కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 18, ఆగస్టు 2026 — 16 పేజీలు



డిమాండ్ తగ్గడంతో ధరలు దిగువకు

వినియోగదారులకు స్వల్ప ఊరట

చికెన్ వ్యాపారులకు నష్టాల భారం

పౌల్ట్రీ రైతుల పైన సైతం ప్రభావం

కరీంనగర్ బిజినెస్, ప్రభాత వార్త: శ్రావణమాసం ప్రభావం చికెన్ మార్కెట్‌పై గట్టిగానే పడింది. సాధారణంగా మంచి డిమాండ్ ఉండే చికెన్‌కు శ్రావణమాసం ప్రారంభం కావడంతో ఒక్కసారిగా కొనుగోళ్లు తగ్గిపోయాయి. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాల కారణంగా చాలామంది ఈ నెలలో మాంసాహారానికి దూరంగా ఉండటంతో చికెన్ విక్రయాలు మందగించాయి. ఫలితంగా మార్కెట్‌లో ధరలు కూడా గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.



16లో



2లో

బీడీ కార్మికుల పొట్ట కొడితే..

పొడెకట్టుడే!

మెట్‌పల్లిలో జాతీయ రహదారిపై బీడీ కార్మికుల మహాధర్నా

బీడీ కార్మిక మహిళలకు, వృద్ధులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి: కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: బీడీ కార్మిక మహిళలకు బీడీ పెన్షన్లు, అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో సోమవారం మెట్‌పల్లి పట్టణంలో మహాధర్నా నిర్వహించారు. పాత బస్‌స్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఆందోళనకు బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



2లో

ప్రజావాణి.. నిద్రల ఒడి?

ఒకవైపు కలెక్టర్‌కు ఆర్జీలు మరోవైపు అధికారుల కునుకుల పర్వం

ప్రజావాణిలో నిద్రలోకి జారుకుంటున్న అధికారులు

సిరిసిల్లఅర్బన్, ప్రభాతవార్త: రచ్చబండపై న్యాయం దొరక్క.. కాళ్లరిగేలా తిరిగినా పనులు కాక.. చేతిలో అర్జీ పట్టుకుని కళ్లనిండా ఆశలతో వచ్చే సామాన్యుడికి ప్రజావాణి ఒక భరోసా. కానీ, క్షేత్రస్థాయిలో

కరీంనగర్ డెయిరీ భూముల బతలాయింపు సరికాదు

ప్రభుత్వంపై పాల ఉత్పత్తిదారుల ఆగ్రహం

జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా



16లో

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కు సమాచారం ఇవ్వకుండానే, కరీంనగర్ డెయిరీ భూములను తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ కు బదలాయించడం సరికాదని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ సిహెచ్.రాజేశ్వరరావ్ అన్నారు. అందుకు నిరసనగా సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి, తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 41

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.



2లో

బీడీ కార్మికుల పొట్ట కొడితే.. పాడెకట్టుడే!

మెట్‌పల్లిలో జాతీయ రహదారిపై బీడీ కార్మికుల మహాధర్నా

బీడీ కార్మికుల పొట్ట కొడితే కాంగ్రెస్ సర్కారుకు పాడెకట్టుడే

బీడీ కార్మిక మహిళలకు, వృద్ధులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి: కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: బీడీ కార్మిక మహిళలకు బీడీ పెన్షన్లు, అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో సోమవారం మెట్‌పల్లి పట్టణంలో మహాధర్నా నిర్వహించారు. పాత బస్‌స్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఆందోళనకు బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బీడీ కార్మికుల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బీడీ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. మొదట నెలకు రూ.1,000గా ఉన్న బీడీ పెన్షన్‌ను అనంతరం రూ.2,000కు పెంచినట్లు చెప్పారు. బీడీలు తయారు చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న వేలాది మంది మహిళలకు ఈ పెన్షన్ ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు.

అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్ల కావస్తున్నప్పటికీ అర్హులైన అనేక మంది బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, వితంతువులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. పెన్షన్ కోసం అర్హత ఉన్నప్పటికీ అనేక మంది నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీ మేరకు రూ.4,000 ఇవ్వలేకపోతే కనీసం ప్రస్తుతం ఉన్న రూ.2,000 పెన్షన్‌ను అయినా అర్హులైన వారందరికీ వెంటనే మంజూరు చేయాలని కోరారు. బీడీ కార్మికుల పొట్ట కొడితే పాడెకట్టుడే బీడీ పరిశ్రమపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, రోజంతా బీడీలు తయారు చేస్తూ మహిళలు కుటుంబాలను పోషిస్తున్నారని సంజయ్ అన్నారు. అలాంటి కార్మికులకు వృద్ధాప్యంలో పెన్షన్ నిలిపివేయడం లేదా కొత్తగా మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు.



బీడీ కార్మికుల పొట్ట కొడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడెకట్టుడే ఖాయమని హెచ్చరించారు. పేదలు, కార్మికులు, వృద్ధుల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలు తగిన సమయంలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగించాలి

గత ప్రభుత్వ హయాంలో పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు అందించామని సంజయ్ తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ పేదల పెన్షన్లను నిలిపివేయకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. అదేవిధంగా పేద కుటుంబాలకు ఉపయోగపడుతున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పేద కుటుంబాలకు ఉపయోగపడిన కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా తిరిగి ప్రారంభించాలని కోరారు. సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్డీఓకు వినతిపత్రం

ధర్నా అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మెట్‌పల్లి ఆర్డీఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. బీడీ కార్మిక మహిళలకు బీడీ పెన్షన్లు, అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. అర్హులైన వారిని గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలని, బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు మరియు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 41

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నుండి అన్ని ఫైల్స్ ఈ ఆఫీసు ద్వారా మాత్రమే పంపాలని జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి.. నిద్రల ఒడి?

ఒకవైపు కలెక్టర్‌కు అర్జీలు మరోవైపు అధికారుల కునుకుల పర్వం

ప్రజావాణిలో నిద్రలోకి జారుకుంటున్న అధికారులు

సిరిసిల్లఅర్బన్, ప్రభాతవార్త: రచ్చబండపై న్యాయం దొరక్క.. కాళ్లరిగేలా తిరిగినా పనులు కాక.. చేతిలో అర్జీ పట్టుకుని కళ్లనిండా ఆశలతో వచ్చే సామాన్యుడికి ప్రజావాణి ఒక భరోసా. కానీ, క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల తీరు చూస్తుంటే ఆ భరోసా కాస్తా భారంగా మారుతోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాల్సిన ప్రజావాణి, కొందరు బాబుల నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దం పడుతోంది. ఓవైపు కలెక్టర్ స్వయంగా బాధితుల గోడు వింటూ అర్జీలు స్వీకరిస్తుంటే.. మరోవైపు వేదికపై ఉన్న కొందరు అధికారులు నిశ్చింతగా నిద్రలోకి జారుకుంటున్న దృశ్యాలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి.

ఫోన్ల ముచ్చట్ల నుంచి కలల లోకంలోకి..

నిన్నమొన్నటి వరకు ప్రజావాణిలో కూర్చుని స్మార్ట్‌ఫోన్లలో మునిగితేలిన కొందరు అధికారులు, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏకంగా నిద్రలోకి జారుకుంటున్నారు. 'బాధితుల గోడు మాకెందుకు? అన్న చందంగా కుర్చీలకే పరిమితమై కునుకుపాట్లు తీస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వచ్చే అభాగ్యులకు ఈ దృశ్యాలు తీవ్ర ఆవేదనను మిగులుస్తున్నాయి.

ప్రజావాణియా.. విశ్రాంతి భవనమా?

గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ప్రజలు ఇచ్చే వినతిపత్రాలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాల్సి ఉంటుంది. అలాంటి కీలకమైన సమావేశంలోనే సాక్షాత్తూ జిల్లా ప్రథమ పౌరుడి (కలెక్టర్) సమక్షంలోనే ఇంతటి నిర్లక్ష్యం కనిపిస్తుంటే, ఇక సాధారణ రోజుల్లో కార్యాలయాల్లో వీరి పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు మండిపడుతున్నారు.



మారు పేర్ల సమస్యకు పరిష్కారం చూపాలి

సింగరేణి సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం

కార్మికుల సర్వీసు, వారసత్వ ప్రయోజనాలకు ఇబ్బందులు

త్వరలో కమిటీ సమావేశం నిర్వహిస్తామని సీఎండీ హామీ

మానవతా దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని ఆ సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐఏఎస్‌ను ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న పలువురు కార్మికుల అధికారిక రికార్డుల్లో ఒక పేరు, ఇతర ధ్రువపత్రాలు లేదా కుటుంబ రికార్డుల్లో మరో పేరు ఉండటంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. మారు పేరు కారణంగా ఉద్యోగ సంబంధిత హక్కులతో పాటు వారసత్వ, కారుణ్య నియామకాలు, సర్వీసు ప్రయోజనాలు, సంక్షేమ పథకాల అమలులో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

సేవా రికార్డులను పరిశీలించాలి

కార్మికుడి నిరంతర సేవా వివరాలు, సంస్థలో ఉన్న రికార్డులు, ఉద్యోగి సమర్పించిన ధ్రువపత్రాలు, ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించి మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని ప్రతినిధులు కోరారు. కేవలం పేర్లలో తేడా ఉందనే కారణంతో ఏళ్ల తరబడి సంస్థకు సేవలందించిన కార్మికులు, వారి కుటుంబాలు తమకు దక్కాల్సిన ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి తగిన మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

కమిటీతో చర్చిస్తాం

ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సానుకూలంగా స్పందించినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు. సంబంధిత డైరెక్టర్ ప్రస్తుతం అందుబాటులో లేనందున, ఆయన తిరిగి విధులకు హాజరైన అనంతరం సంబంధిత అధికారులతో కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎండీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో మారు పేర్ల సమస్యకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని సీఎండీ తెలిపినట్లు వెల్లడించారు.

సమస్యపై సమగ్ర పరిశీలన

సింగరేణి వ్యాప్తంగా మారు పేర్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల వివరాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా యాజమాన్యంతో చర్చలు కొనసాగిస్తామని ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. కార్మికుల సర్వీసు హక్కులు, కుటుంబ సంక్షేమ ప్రయోజనాలు కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు యాజమాన్యంతో సంప్రదింపులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీఎండీని కలిసిన ప్రతినిధి బృందంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ వికాస్‌కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ కరవు.. చర్యలేవి?

ప్రజావాణి అంటే కాలక్షేప వేదిక కాదని, ప్రజల కన్నీళ్లు తుడిచే బాధ్యతాయుత వేదికని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. కుర్చీల్లో కునుకు పాట్లు తీసే అధికారుల తీరుపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని, బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.



నేతల అనైతిక పనుల వల్ల..
కుటుంబాలు కూలీపోతున్నాయి..
ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి..
ప్రజల ఆందోళన

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తల్లిదండ్రులు జన్మనిచ్చి.. పెంచి పెద్దచేస్తే.. 18ఏళ్ల వయస్సు వచ్చాక ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కులో మొదటగా ఓటు హక్కు పొరునికి లభిస్తుంది. మనం గ్రామ వార్డు సభ్యుని మొదలుకుని, పార్లమెంట్ సభ్యుని వరకు నచ్చిన వారికి పార్టీకి, నచ్చిన వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించుకుంటే.. వారు కడుపున పుట్టిన బిడ్డల్లా ప్రజల మాన, ప్రాణాలను వారి ఆస్తులను రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించవల్సిన ప్రజాప్రతినిధులు ఆ ముసుగులో మితిమీరిన వ్యామోహాలతో అక్రమ సంబందాలు.. భూకబ్జాలు, వసూళ్ళకు పాల్పడుతుండడంతో కుటుంబాలు కూలిపోతున్నాయి. అవమానభారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఆరుమాసాల కాలంలో పలువురు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకోవడం దురదృష్టకరమని పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మున్సిపాలిటీ పరిధిలోని ఒక వార్డులో ఒక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఒక వివాహిత మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుంటే ఆ సంఘటనను ఆసరాగా తీసుకున్న ఆమె కుటుంబ సభ్యులు ఆ వార్డుకు చెందిన ఒకరిద్దరు వ్యక్తులు ఆ మాజీ కౌన్సిలర్‌ను బెదిరింపులకు గురిచేసి లక్షల రూపాయల దండుకుని మరోమారు బెదిరింపులకు గురిచేయడంతో ఆరుమాసాల క్రితం అవమానభారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో విషాదాన్ని నింపింది.

నెలరోజుల క్రితం పట్టణంలోని ఒక వార్డు నుండి ప్రధాన పార్టీ అభ్యర్థిగా పోటిచేసి పరాజయం పొందిన వ్యక్తి ఒక వివాహిత మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఆరుమాసాల పాటు ఆ కుటుంబంలో గొడవలు చెలరేగి, రోడ్డున పడడం ఇటీవలనే రెడ్‌హ్యాండెడ్‌గా ఆ నేతను పట్టుకోవడంతో ఆ అవమానభారాన్ని తట్టుకోలేక స్వయం ఉపాది పనులు చేసుకుని జీవించే ఆ వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సభ్య సమాజాన్ని కంటతడి పెట్టించింది. పట్టణంలో పలు వార్డుల పరిధిలో ప్రభుత్వ ఖాళీస్థలాలను అధికార బలంతో ఆనాడు కబ్జా చేసుకున్న నేతలు లక్షలాది రూపాయలు అమ్ముకుని కాలం గడుపుతున్నారు.

ఇది ఇలా ఉండగా, మున్సిపాలిటీ పరిధిలోని ఒక మాజీ ప్రజాప్రతినిధి ఆ వార్డులో పేద, మధ్యతరగతి కుటుంబ పరిస్థితులు ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని తనకు తోచిన విధంగా మహిళలను లోబర్చుకుంటున్నారని పట్టణంలో వుకార్లు చేస్తున్నప్పటికి ఆ ప్రజాప్రతినిధిని వారం రోజుల క్రితం రెడ్ హ్యాండెడ్‌గా కుటుంబ యజమాని పట్టుకుని ఇరువురిని గొడ్డును చితకబాదినట్లు బాధిన సంఘటన పట్టణంలో సంచలనాన్ని రేపింది. ఈ సంఘటనపై సామాజిక మాద్యమాలలో ఇష్టగోష్టి పలు కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికి ఇలాంటి సంఘటనలు జరుగుతున్న వైట్ కాలర్ నేరాలు పట్టణంలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్న రాజకీయ పార్టీల నేతల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఓట్లేసి గెలిపించుకున్న ప్రజలు వారి దురదృష్టంగా భావిస్తున్నారు. మేం ఏం చేసిన చెల్లుతుందనే మీతిమిరిన ఆలోచనలతో పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతనిధులు ప్రజల మానా, ప్రాణాలను దోచుకుంటున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గడిచిన 10 సంవత్సరాల కాలంలో అనేకం జరిగాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓట్లేసి పాలకులే మా పాలిటి దేవుళ్లుగా మిమ్ములను గెలిపించుకున్న పాపానికి కొంతమంది అనైతిక పనులకు పాల్పడుతూ, విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని వారిని ప్రశ్నించే వారిని టార్గెట్‌గా చేసివేదింపులకు గురిచేసునతన్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సమాజంలో మిమ్మల్నినమ్ముకుని పార్టీ భీఫాంలు ఇచ్చిన ఆ పార్టీ విలువలను.. ఓట్లేసిన ప్రజల మానా, ప్రాణాలను మీరు కాపాడుతారని మీలో మార్పు వస్తుందని చేతులెత్తి జమ్మికుంట పట్టణ ప్రజలు మిమ్మల్ని వేడుకుంటున్నారు. ఈ సంఘటనలపై జమ్మికుంట పోలీసులు ఓ కంట నిఘా వేసి ఉంచాలని ప్రజలు చట్టాన్ని వేడుకుంటున్నారు.

మున్సిపాలిటీ పరిధిలో.. దళారుల సమాంతర పాలన..

జమ్మికుంట మున్సిపాలిటీపరిధిలోని 30 వార్డులను జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం, అధికార యంత్రాంగం ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పాలన కొనసాగిస్తున్నారు. అయినప్పటికి అనేక వార్డుల పరిధిలో కొత్త ఇండ్ల నిర్మాణాలు, పాత ఇండ్లపై అదనపు అంతస్తుల నిర్మాణానికి మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో పర్మిషన్లకోసం ఇంటి యజమానులు దరఖాస్తు పెట్టుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు రుసుము చెల్లించినప్పటికి పలు వార్డులలో దళాలరులు ఉదయం 5.00 గంటల నుండి 10 గంటల రకు ఎక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయో..? డేగా కండ్లతో పసిగట్టి ఆ నిర్మాణాలలోని లోపాలను గుర్తించి, టౌన్ ప్లానింగ్ అధికారులకు, మున్సిపాలిటీలోని కొందరు సిబ్బందికి గుప్పెట్లో పెట్టుకుని వారికి సమాచారం అందించి, ఆయా వార్డులలో నిర్మాణ పనులను ఆపింపజేయడం ఆ తదుపరి బేర, సారాలు చేసుకుని లక్షల రూపాయలు దండుకుంటూ మున్సిపాలిటీ పాలకవర్గానికి కొందరు కొన్ని వార్డులలో సమాంతర పాలన జరుపుతున్నారని పలు వార్డుల ప్రజలు ప్రభాతవార్తత దృష్టికి తీసుకువచ్చారు. కొద్ది రోజుల క్రితం ఇంటి యజమాని ఏ తప్పు చేయనప్పటికి భయభ్రాంతులకు గురిచేసి 45వేల రూపాయలు దళారులు దండుకపోయినట్లు ఆ యజమాని కన్నీంటి పర్యాంతమయ్యారు. మున్సిపాలిటీ పాలకవర్గం, కమీషనర్ చొరవ తీసుకుని మీ నిబంధనల మేరకు పర్యావేక్షణలు జరపాలని మీకు మధ్యలో ఈ దళారులు సమాంతర పాలన జరపడమేమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



కుటుంబ కలహాలతో రైలు కిందపడి
వ్యక్తి ఆత్మహత్య.....
సూసైడ్ నోట్ రాసి బలవన్మరణం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన సోమవారం జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుల్లి సంపత్ (50) అనే వ్యక్తి జమ్మికుంట రైల్వే ట్రాక్ పై రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనా స్థలంలో ఆయన రాసిన సూసైడ్ నోట్ లభ్యమైంది. గత ఆరు సంవత్సరాలుగా తన తమ్ముడు రవితోపాటు తల్లిదండ్రులు తనను తీవ్రంగా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంపత్ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తమ్ముడు రవి తక్షణమే ఇంటిని ఖాళీ చేసి వెళ్లాలని తన ఇంటిని తన పిల్లలకే చెందేలా చూడాలని న్యాయవాదిని పెద్దలను కోరారు. తన పిల్లలను ఎవరు ఇబ్బంది పెట్టవద్దని వేడుకుంటూ బంధుమిత్రులు వార్డు ప్రజలు తనను క్షమించాలని లేఖలో రాశారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోటును పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని రైల్వే పోలీసులు తెలిపారు.





జమ్మికుంటలో విషాదం..
రిటైర్డ్ ఎంఈవో బావనరుషి మృతి..
పలువురి నివాళులు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజాన్ని సమపాలల్లో నిత్యం తీర్చిదిద్దే.. ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతగా.. సామాజిక బాధ్యతగా ఉన్నతమైన సబ్జెక్టు టీచర్‌గా.. గొప్ప అడ్మినిస్ట్రేటర్‌గా, మండల విద్యాధికారిగా ఏళ్ల తరబడి కరీంనగర్ జిల్లాకే ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచిన రిటైర్డ్ ఎంఈవో తాటిపాముల బావనరుషి (67) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. దీనితో జమ్మికుంట పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 35సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులకు దిక్సూచిగా నిలిచి అన్ని రంగాలలో తీర్చిదిద్దిన బావనరుషి ఉపాధ్యాయలోకానికి ఆదర్శవంతుడిగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నో అవార్డులు అందుకున్నాడు. ఆయన చివరి దశలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, జమ్మికుంట మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి గొప్ప మండల విద్యాధికారిగా పేరు తెచ్చుకున్నారు. 2017వ సంవత్సరంలో ఉద్యోగ పదవి విరమణ చేసారు. విశ్రాంత జీవితం గడుపుతున్న బావనరుషి ఆకస్మికంగా గుండెపోటుతో మృతిచెందడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మండల విద్యాధికారి హేమలత వందలాది ఉపాధ్యాయులు వారి కుటుంబానికి సంతాపం ప్రకటించారు. బావనరుషి మృతివార్త పట్టణంలో విషాదాన్ని నింపింది.

కళ్యాణ లక్ష్మి కొనసాగించాలని
బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సోమవారం హుజూరాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో వాగ్దానాలు చేసి అలవి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం కేసీఆర్ పెట్టిన మంచి పథకాలను రద్దు చేయాలని కుట్రతోనే కోర్టులో ప్రభుత్వం సమాధానం చెప్పలేదన్నారు. డబ్బుతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని చెప్పి ప్రస్తుతం దానిని ఆపివేయడం కోసం కొత్త కుట్రలకు కాంగ్రెస్ పార్టీ తెరదీసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టులో తమ విధానాన్ని స్పష్టం చేసి వెంటనే ఆడబిడ్డలకు ప్రయోజనం కలిగించే కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ పథకంపై స్పష్టమైన విధానం ప్రకటించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు కేశిరెడ్డి లావణ్య, గందె శ్రీనివాస్, ప్రతాప మంజుల, మాజీ ప్రజా ప్రతినిధులు గందె రాధిక, మారేపల్లి సుశీల, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, యాదగిరి నాయక్, ఎండి. ఇమ్రాన్, మక్కపల్లి కుమారస్వామి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, సర్పంచ్ పోల్సాని రామారావు, కాసాగోని కిరణ్, కొలిపాక సమ్మయ్య, తులసి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు
ప్రోత్సాహకాలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన పది మంది విద్యార్థులను రిటైర్డ్ ఎంఈఓ ఇలసాగరం వీరస్వామి మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులలో పోటీతత్వం పెంచేందుకే దాతలు ప్రతి సంవత్సరం ఇలాంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నారని, విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దాత ఇలసాగరం వీరస్వామి మాట్లాడుతూ... వచ్చే విద్యా సంవత్సరం కూడా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఈరోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటాడని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు లక్ష్మిప్రియ, కృష్ణమయి, రేష్మ, చరిష్మా, పావని, శిరీష, వర్షిత, సింధుశ్రీ, ప్రసన్న, సాయిశ్రీలను ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోర్గాల తిరుమల, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కనుల పండుగగా నాగుల చవితి

కోరుట్ల, ప్రభాతవార్త :



పవిత్ర శ్రావణమాసం లో వచ్చే నాగులచవితి వేడుకలు సోమవారం పట్టణంలో కనుల పండుగ జరిగాయి. పట్టణంలోని గంగంపేట ఏరియాలో గల మహాదేవ స్వామి ఆలయం, ఐలాపూర్ రోడ్ లోని పెద్దమ్మ ఆ లయం, నక్కలగుట్ట ప్రాంతంలోని శ్రీ రేణుకఎల్లమ్మ ఆలయం, స్థానిక సాయిబాబా ఆలయంతో పాటు పలు ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో, ఉపవాసంతో పుట్ట వద్దకు చేరుకొని పుట్టలో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు.అన్నదమ్ములకు అక్కచెల్లెలు కండ్లు కడిగి ఆశీర్వదించారు. మహాదేవస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లమండలంలో..

కోరుట్లరూరల్,ప్రభాతవార్త:



పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలం లోని అతి పురాతనమైన ఆలయం శ్రీ నాగులమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతోపాటు, చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని ఆలయంలోని పుట్టకు అమ్మవార్లకు పాలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మేడిపల్లి ప్రజావాణి లో 10 దరఖాస్తులు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మండల స్థాయిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ అంజుమ తెలిపారు. రెవెన్యూ కి సంబంధించి 8, ఇరిగేషన్ 1, విద్యకు సంబంధించి 1 మొత్తం 10 వచ్చినట్లు తెలిపారు. ప్రజలనుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిందర్ ఎస్సై , ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భీమారం మండలంలో...

ప్రజావాణిలో 11 అర్జీల స్వీకరణ

భీమారం, ప్రభాతవార్త: మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం భీమారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఎంపీవో చి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 11 అర్జీలు అందగా.. రెవెన్యూకు 7, ఐసిడిఎస్, మత్స్య, ఉద్యానవన, నీటిపారుదల శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. అందిన అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల



పరిధిలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని, పరిష్కరించడానికి వీలుకాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదికలు సమర్పిస్తామని రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రజావాణికి తహసీల్దార్ కోట వసంత, ఎంఈఓ వై. మధుసూదన్ రెడ్డి, ఏఓ కీర్తి కుమారి, హౌసింగ్ ఏఈ హర్షిత, విద్యుత్ ఏఈ బి. అశోక్, ఐసిడీస్ భాగ్యలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ బి. సిద్ధార్థ, ఇరిగేషన్ ఏఈఈ జి. ప్రవీణ్, ఈజీఎస్టిఏ వేణుగోపాలచారి, గ్రిడ్ ఏఈ శివానితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల ప్రభాతవార్త :

బీడీలు చేసే మహిళలకు బీడీ పెన్షన్, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కేసీఆర్ బీడీ పెన్షన్‌ను ప్రారంభించారని, దేశంలోనే బీడీ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొదట రూ.1,000 పెన్షన్ అందించి, అనంతరం రూ.2,000కు పెంచారని, ఈ పెన్షన్‌తో బీడీ కార్మిక మహిళలు ఆత్మగౌరవంతో జీవించారని, కేసీఆర్ హయాంలో లక్షలాది మందికి ఆసరా పెన్షన్లు అందించామని, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నోట్ల రద్దు అయిన పెన్షన్లు ఆపలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వితంతులకు పెన్షన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.ఎన్నికల సమయంలో రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం రూ.2,000 పెన్షన్ అయినా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు అందేలా



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలన్నారు. అనంతరం బీడీ కార్మిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, బీడీ కార్మికులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు .

గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి ప్రజావాణి

ప్రజలు వినియోగించుకోవాలి

జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ

చొప్పదండి,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి ప్రజావాణిలో ఆర్జీలు పెట్టుకునేందుకు ఇబ్బంది కలుగుతుందన్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మేలు జరిగేందుకై స్థానికంగానే మండల పరిషత్ కార్యాలయాల్లో



ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ కోరారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజల నుండి 52 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ప్రతి సోమవారం ఈ ప్రజా వాణి కార్యక్రమం కొనసాగుతుందని, మండల ప్రజల వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వై తిరుపతిరావు తో పాటు మండలాధికారులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

కోరుట్ల, ప్రభాతవార్త :



ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం పట్టణంలోని ఎరుకలవాడ వద్ద గాంధీ విగ్రహం సమీపంలో జాతీయ రహదారి 63పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పట్టణంలోని ప్రకాశం రోడ్డు కు చెందిన గంగాదేవి రాహుల్ (18), రాహుల్ స్నేహితులు కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన వర్షిత్, సళ్ళం శ్రీశాంత్ లతో కలిసి శ్రీశాంత్‌కు చెందిన కేటీఎం ద్విచక్ర వాహనం నెంబర్ టీఎస్ 01 ఈఎల్ 0414 పై భోజనం చేసేందుకు మెట్పల్లి రోడ్డు వైపు వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా, ఎరుకలవాడ వద్ద రోడ్డుకు ఎడమ వైపున ఉన్న కాల్వర్ట్ వద్దకు చేరుకునే సమయంలో వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో కాల్వర్ట్‌ను ఢీకొంది.ఈ ప్రమాదంలో రాహుల్ రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయం అయి తీవ్ర రక్తస్రావం జరుగగా అతడిని చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో ఇద్దరు దుంపేట వర్షిత్ సళ్ళం శ్రీశాంత్‌లకు గాయాలు కాగా, వారు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఈ ఘటనపై కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం ఎస్ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ వేగం కంటే భద్రత ముఖ్యం – ఒక్క క్షణం నిరక్ష్యం ఒక కుటుంబం మొత్తాన్ని విషాదంలోకి నెడుతుందన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు.

ప్రజావాణిలో 9 దరఖాస్తులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండల స్థాయిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు 5, మున్సిపాలిటీకి 1, విద్యుత్ శాఖకు 1, లేబర్ ఆఫీసుకు 1, డీఆర్డీవో కార్యాలయానికి 1 చొప్పున అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్సైతో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలో అలియాస్ బాధితుల ఆమరణ దీక్ష

ఆరోగ్యం క్షీణిస్తున్నా దీక్ష విరమించేది లేదంటున్న బాధితులు

గోదావరిఖని,ప్రభాతవార్త:

....సింగరేణిలో మారుపేర్లు (అలియాస్), విజిలెన్స్ కేసుల కారణంగా డిపెండెంట్ ఉద్యోగాలకు దూరమైన కుటుంబాల ఆవేదన ఆందోళనగా మారింది. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఆగస్టు 12 నుంచి కొనసాగుతున్న దీక్షా శిబిరంలో పలువురి ఆరోగ్యం క్షీణించడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. అయినప్పటికీ సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్షను విరమించేది లేదని బాధితులు స్పష్టం చేస్తున్నారు.సింగరేణి కార్మికుల కుటుంబాలకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించే ప్రక్రియలో మారుపేర్లు, విజిలెన్స్ కేసులు అడ్డంకులుగా మారాయని బాధితులు పేర్కొంటున్నారు. పేర్లలో తేడాలు, పాత రికార్డులు, విజిలెన్స్ విచారణలు వంటి కారణాలతో అర్హత ఉన్న కుటుంబాలు కూడా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని ఆరోపిస్తున్నారు. ఆరోగ్యం క్షీణిస్తున్నా పోరాటంమారుపేర్ల సంఘం అధ్యక్షుడు లక్క శ్రావణ్ గౌడ్‌తో పాటు పలువురు బాధితులు నిరాహార దీక్షలో కొనసాగుతున్నారు. ఐదు రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో దీక్షలో పాల్గొంటున్న కొందరి ఆరోగ్య పరిస్థితి క్షీణించినట్లు సహచరులు తెలిపారు. వైద్యపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నా తమ కుటుంబాల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తామని బాధితులు చెబుతున్నారు. యాజమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్షను విరమించబోమని తేల్చిచెబుతున్నారు. కార్మిక సంఘాల మద్దతుబాధితుల ఆందోళనకు కార్మిక సంఘాల నుంచి మద్దతు పెరుగుతోంది. ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి బాధితులకు సంఘీభావం తెలిపారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సింగరేణి యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగకపోతే సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు కూడా దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. బాధిత కుటుంబాల సమస్యను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తీవ్రంగా పరిగణించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.రామగుండం కార్మికుల సంఘీభావంకొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనకు రామగుండం ప్రాంతం నుంచి కూడా మద్దతు లభిస్తోంది. రామగుండం ఏరియా1, ఏరియా2, ఏరియా3కు చెందిన కార్మికులు బాధితుల డిమాండ్లకు సంఘీభావం ప్రకటించారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను ఇకనైనా యాజమాన్యం తేల్చాలని వారు కోరుతున్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.దీక్షలో పాల్గొంటున్న వారి ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలు జరపాలని రామగుండం కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే రామగుండం నుంచి కూడా పెద్ద ఎత్తున మద్దతు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బాధితుల పోరాటానికి చివరి వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఇకనైనా పరిష్కారం చూపేనా?మారుపేర్లు, విజిలెన్స్ కేసుల పేరుతో డిపెండెంట్ ఉద్యోగాలకు దూరమైన కుటుంబాల కేసులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి చట్టపరమైన, సంస్థాగత నిబంధనల పరిధిలో పరిష్కారం చూపేందుకు ప్రత్యేక విధానం రూపొందించాలని కోరుతున్నారు.దీక్ష ఐదో రోజుకు చేరినా స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడంతో బాధితుల్లో ఆగ్రహం పెరుగుతోంది. ఇప్పటికే ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత విషమించకముందే యాజమాన్యం చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాలు, బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. సమస్యను వ్యక్తిగత కేసులుగా కాకుండా సింగరేణి కార్మిక కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలన్న డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది.

కార్మికుల న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వాలు కార్మిక లోకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చి వారి న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని బిఎమ్ఎస్ రాష్ట్ర నాయకుడు జె రామ్మోహన్ స్పష్టం చేశారు. హక్కుల సాధన, ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు లక్ష్యంగా పెద్దపల్లి జిల్లా పాలనాధికారి కార్యాలయం ప్రాంగణంలో బిఎమ్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకుడు వడ్డేపల్లి కుమారస్వామితో కలిసి ఆయన మాట్లాడారు. ఉత్పత్తి రంగంలో భాగస్వాములవుతున్న శ్రామికులకు తగిన వేతనాలు, భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. జాతీయ స్థాయిలో నెలకు కనీస వేతనం 30000 రూపాయిలు చేయాలని, ఇఎస్ఐసి వేతన పరిమితి 42000 రూపాయిలకు, ఇపిఎఫ్ కనీస పెన్షన్ 7500 రూపాయిలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇపిఎఫ్, ఇపిఎస్ పరిమితులు 30000 రూపాయిలకు, బోనస్ అర్హత 18000 రూపాయిలకు సవరించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి వర్తింపజేయాలని, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగానికి 5 రోజుల పనిదినాలు, గ్రాట్యుటీ 40 లక్షల రూపాయిల పెంపు అమలు చేయాలన్నారు. ఎల్ఐసి ఏజెంట్లకు శ్రామిక హోదా ఇచ్చి భద్రత కల్పించాలని, లేకపోతే పోరాటాలు తీవ్రతరం



చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయివేన సతీష్, బొమ్మనవీణ చంద్రమోళి, చల్ల సత్యనారాయణరెడ్డి, మీనుగు సంతోష్, బండారి శ్యాంసుందర్, పి వేణుగోపాలరావు, సాగర్ రాజు, పురుషోత్తం, ఆవుల సతీష్, యాదగిరి సత్తయ్య, వై సారంగపాణి, ఆకుల హరి, దాసరి శ్రీనివాస్, కర్రావుల మహేష్, ఏముల సత్యనారాయణ, గాజుల వెంకటస్వామి, మేడ రామ్మూర్తి, వంశీకృష్ణ హాజరయ్యారు.

కళ్యాణలక్ష్మి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మాజీ శాసనసభ్యుడు దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ఆడబిడ్డల పెళ్లిళ్ల సహాయ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని పెద్దపల్లి మాజీ శాసనసభ్యుడు దాసరి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో పేదింటి ఆడపిల్లలకు అండగా ఉండటానికి ఈ పథకాలను



ప్రవేశపెట్టారని వివరించారు. రూ.51,000తో మొదలైన ఆర్థిక సాయాన్ని రూ.1,00,116 వరకు పెంచి పేదలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు ఈ పథకాల అమలును పక్కనబెట్టడంతో లబ్ధిదారులు తీవ్ర వేదనకు గురవుతున్నారన్నారు. నెలల తరబడి నిధులు విడుదల కాకపోవడంతో పేద కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి నిధులు విడుదల చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసనలో నాయకులు రాకేష్, రఘువీర్ సింగ్, ఉప్పు రాజకుమార్, పూదరి చంద్రశేఖర్, సతీష్ గౌడ్, మార్క్ లక్ష్మణ్, ముత్యాల రాజయ్య, పాలితం బాపు గౌడ్, ముస్తాక్, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరచాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య, విద్యా సంస్థల్లో నెలకొన్న లోపాలను సరిదిద్ది సేవలను వేగవంతం చేయాలని కోరుతూ సిపిఎం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించింది. సిపిఎం నాయకుడు ఎన్ బిక్షపతి మాట్లాడుతూ తమ కమిటీ ప్రతినిధులు జిల్లాలోని ప్రధాన కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివేదిక రూపంలో తయారు చేసినట్లు వివరించారు. గోదావరిఖని ఆసుపత్రిలో పర్యవేక్షణ అధికారుల కొరత వల్ల మోలిక సదుపాయాలు క్షీణించాయని, రూ.కోట్ల విలువైన ఎమ్మారై యంత్రం గత ఏడాది కాలంగా మూలనపడి ఉందని మండిపడ్డారు. పెద్దపల్లి ఆసుపత్రిలో డాక్టర్లు రోగులను సరిగ్గా పరీక్షించకుండానే మందులు రాస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలు చదువుతుంటే కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. డిజిటల్ క్లాసులు ఉన్నప్పటికీ బోధించేందుకు అవసరమైన సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకపోవడం శోచనీయమన్నారు. గోదావరిఖని పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఉన్నా పనిచేయడం లేదని, రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. మంథనిలో అద్దె భవనంలో నడుస్తున్న బాలికల హాస్టల్‌కు పక్కా భవనం నిర్మించి సదుపాయాలు మెరుగుపరచాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వై యాకయ్య, ఏ ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఏ మహేశ్వరి, జి జ్యోతి, సిపెల్లి రవీందర్, బూడిద గణేష్, కల్లేపల్లి ఆశోక్, నవీన్ హాజరయ్యారు.

తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా అధ్యక్షుడిగా రమేష్

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



రామగుండం: తెలంగాణ ఉద్యమకారుల సమితి (టీయూఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కత్తెరమల్ల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలోని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడాలని రమేష్‌కు సూచించారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని కోరారు.తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

రామగిరి ఖిల్లా రహదారి వెడల్పుకు తీర్మానం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ - రామగిరి ఖిల్లా రహదారి వెడల్పునకు గ్రామస్తులు తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అధ్యక్షతన గ్రామస భనిర్వహించారు.రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు కొరకు 280 ఎకరాల స్థలం ను ప్రభుత్వం సేకరించింది. ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్షలు ఈ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డు వెడల్పు చేయించాలని, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో 25 ఫీట్ల రోడ్డు ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. వెంటనే గ్రామంలో మార్కింగ్ చేశారు. తీర్మానం కాపి నీ జిల్లా కలెక్టర్ కు అందనివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక - ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతి - వెంకటేష్, జక్కుల పద్మ చందన్ కుమార్, కెక్కర్ల ఉషా అశోక్, కండే లక్ష్మి గట్టయ్య, కండే సాహితి పోశం, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, వివిధ పార్టీల నాయకులు సందవేన కుమార్, కొండు లక్ష్మణ్, ధర్మల వెంకటేష్, కొవ్వూరి సురేష్, భాద్రపు కృష్ణమూర్తి, కొండు అంజన్న, జేకే యాదవ్, కనవేన సదానందం, పబ్బ మొగిలి,బొంగురల.రవి,ఇజ్జగిరి సంపత్, దాసరి మల్లి తదితరులు పాల్గొన్నారు.

అడంబరంగా నాగుల చవితి వేడుకలు : ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- పుట్టల వద్ద పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- అభిషేకాలు శ్రావణ సోమవారం సందర్భంగా నాగదేవతల ఆరాధన
- భక్తులకు ఉచితంగా ఆవు పాల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి ,కోమటికోండపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపేట్, ఇబ్రహింపట్నం ,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో శ్రావణమాసంలో అత్యంత పవిత్రమైన నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో సోమవారం నిర్వహించారు. మెదటి శ్రావణ సోమవారం కావడంతో పండుగకు మరింత విశిష్టత చేకూరింది. తెల్లవారుజాము నుంచే మహిళలు, యువతులు, కుటుంబ సభ్యులు పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతలకు పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో నాగదేవతలను ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగా భావిస్తూ ఆరాధించే సంప్రదాయం అనాదిగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భక్తులు నాగదేవతల అనుగ్రహం కోసం ఉపవాస దీక్షలు పాటించి, పుట్టల వద్ద దీపాలు వెలిగించి, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. కుటుంబ సుఖశాంతులు, సంతానాభివృద్ధి, పంటల సమృద్ధి, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.నాగుల చవితి సందర్భంగా గ్రామాల్లోని శివాలయాలు, నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, సహస్రనామ పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ



వస్త్రధారణలో పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామలలో పలువురు దాతలు, యువకుల సంఘాలు భక్తులకు ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేశారు.పుట్టల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజా సామగ్రి, తాగునీరు తదితర ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో ప్రతి వీధి పండుగ శోభతో కళకళలాడగా, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రకృతి, సంప్రదాయం, భక్తి విశ్వాసాల సమ్మేళనంగా నిలిచే నాగుల చవితి పర్వదినం గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిందని పలువురు పెద్దలు పేర్కొన్నారు.గ్రామలకు ఎలాంటి కీడు సోక కుండా ఉండలని పాడి పంటలు సంవృద్ధిగ రావలనీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖర్గేను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త :

ఉత్తరాఖండ్‌లోని హర్ద్వాలి జిల్లాలో రామ్‌లీలా మైదానంలో ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన అనంతరం ఆయన ప్రసంగించిన ప్రదేశాన్ని కులం పేరుతో శుద్ధి యాగం చేయడాన్ని నిరసిస్తూ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసుద్దీన్ మాట్లాడుతూ, కుల వివక్షకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన ప్రాంతాన్ని కులం పేరుతో శుద్ధి చేయడం దళితుల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు బాధ్యులైన బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మైలారపు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, బత్తుల నరేష్, మసుల



ప్రవీణ్, ఖాజా అజీమొద్దీన్, గుడిగందుల అజయ్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ప్రణయ్, పట్టణ జనరల్ సెక్రటరీలు జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్, వైస్ ప్రెసిడెంట్ నేమూరి లవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ జాకీర్, మైనార్టీ నాయకులు పసి బేగ్, సమ్ము, కాంగ్రెస్ నాయకులు పిప్పెర రాజేష్, ద్యావనపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతాపార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి

రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును జగిత్యాల జిల్లా బీజేపీ నేతలు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుపరావు, పూదరి అరుణ, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ధోనీకేల నవీన్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సమస్యలపై ఆందోళనలు చేపట్టాలని నేతలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సమష్టిగా పనిచేయాలని సూచించారు.

బీసీలకు ఉచిత కుట్టు మిషన్లు, దివ్యాంగుల పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్ సోమవారం కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వెల్మ కార్పొరేషన్ చైర్మన్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన బీసీ వర్గాల మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కోసం, దివ్యాంగులు, వితంతు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే జువ్వాడి భవన్ లో తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవసరమైన సమాచారం అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని జెట్టి లక్ష్మణ్ పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి...

రామడుగు ,ప్రభాతవార్త

శ్రావణ మాసంలో వచ్చే మొదటి సోమవారం నాగుల పంచమి ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఉదయం నుంచి దేవాలయాలు పాముల పుట్టల వద్ద మహిళలు, పిల్లలతో కలిసి తండోపతండాలుగా బయలుదేరి నాగదేవతకు పాలాభిషేకం చేసి, నైవేద్యాలు సమర్పించి ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

మెట్‌పల్లి వార్త

బీడీ కార్మికులు, వృద్ధుల పింఛన్ల కోసం బీఆర్ఎస్ ధర్నా

మల్లాపూర్, ప్రభాతవార్త:



బీడీకార్మికులకు పింఛన్లు, అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా స్థలానికి వచ్చిన ఎంపీడీఓ అల్వాలా శ్రీకాంత్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను తాత్కాలికంగా విరమించారు. 15 రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే మరోసారి ధర్నా చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కదుర్క నర్సయ్య, తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య, శరత్‌గౌడ్, లింగస్వామి, బైరి రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి డివిజన్ లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మెట్‌పల్లి డివిజన్ లోని మెట్ పల్లి,మల్లాపూర్, ఇబ్రహింపట్నం మండలాలలో నాగుల చవితి ఘనంగా నిర్వహించారు అలాగే పట్టణంలోని ఖాదీ ప్రాంగణంలో ఉన్న నాగుల పుట్ట వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పాల్గొని నాగేంద్రుడికి పాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చైర్మన్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోడ్ల ఆనంద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ డీఈ నాగేశ్వర్ రావుతో పాటు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగేంద్రుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

అభ్యర్థుల ఒరిజినల్ ధృవపత్రాల పరిశీలన

ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగ లక్ష్మి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని నిజామాబాద్, మర్తనపేట, కోనరావుపేట గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఒరిజినల్ ధృవపత్రాలను నేడు పరిశీలన చేయనున్నట్లు సూపర్‌వైజర్ గంగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తున్న చేసుకున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వేములవాడ పట్టణంలోని ఐసిడియస్ కార్యాలయంలో ఉదయం 10:30గంటలకు హాజరు కావాలని సూచించారు.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తుల ను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి లో 136 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ సేకరించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 02 దరఖాస్తులు, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 07 దరఖాస్తులు, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

మండలాల్లో స్వీకరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించార. మండలాల వారీగా దరఖాస్తులు స్వీకరించారు.బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 11, చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 07, గంభీరావుపేట మండలం 07, కోనరావుపేట మండలం 15, ముస్తాబాద్ 18, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 20, వీర్నపల్లి మండలం 08, వేములవాడ అర్బన్ మండలం 07, వేములవాడ రూరల్ మండలం 05, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 07 చొప్పున వచ్చాయి. మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కార్మికులందరికీ జౌళి శాఖ కార్డులివ్వాలి

10శాతం యారన్ సబ్సిడీని పునరుద్ధరించాలి

జౌళిశాఖ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:



అర్హులైన చేనేత,పవర్‌లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులందరికీ తక్షణమే జౌళి శాఖ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, గతంలో మాదిరిగా 10 శాతం యారన్ సబ్సిడీని వెంటనే అందించాలని సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చేనేత, జౌళి శాఖ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరుకు ప్రకటన చేయగా, జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమీక్షలో నేత కార్మికుల పింఛన్లకు జౌళి శాఖ కార్డు తప్పనిసరి అని స్పష్టం చేశారని గుర్తుచేశారు. అయితే క్షేత్రస్థాయిలో జౌళి శాఖ అధికారులు మాత్రం కార్డులు జారీ చేయబోమని చెప్పడం తీవ్ర అన్యాయమన్నారు. గతంలో కార్డుల పంపిణీలో అవినీతి జరిగిందనే నెపంతో ఇప్పుడు అర్హులైన కార్మికులకు కార్డులు నిరాకరించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. అధికారుల తప్పిదాలకు అమాయక కార్మికులను బలిచేయడం సరికాదన్నారు. పింఛన్ల దరఖాస్తు గడువు ముగిసేలోగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు ఇవ్వాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని జౌళి శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.చేనేత శాఖ మంత్రి సిరిసిల్లకు మూడుసార్లు వచ్చినా కేవలం యాజమాన్యాలతోనే సమీక్షలు జరిపారని, కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. క్షేత్రస్థాయిలో కార్మికుల ఆర్థిక స్థితిగతులపై ప్రత్యేక సమీక్ష జరిపి, కుటుంబాలకు ఆసరాగా నిలిచే 10 శాతం యారన్ సబ్సిడీని వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటి వేణు, సీపీఐ (ఎంఎల్) నాయకులు సోమిశెట్టి దశరథం, ఎనగందుల రాజు, సామల కృష్ణ, హరి రాయమల్లు, కాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం చేయాలి ; జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. టోల్ ఫ్రీ నంబర్ 1097 క్యూ ఆర్ కోడ్ తో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ర్యాలీ ఐడీఓసీ నుంచి మొదలై సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్‌స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా మానేరు వంతెన వరకు చేరుకొని.. తిరిగి ఐడీఓసీకి చేరుకొని ముగించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు



వైద్యం, మందులు, కౌన్సెలింగ్ పై వివరించాలని తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు దరఖాస్తులు

పాఠశాల మరుగుదొడ్ల అపరిశుభ్రతపై గగ్గోలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 7 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో అనుముల రాజేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల అపరిశుభ్రతపై ఫిర్యాదారుడు గగోలు పెట్టారు. సంవత్సర కాలంగా పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రం చేయడం లేదని పలుసార్లు విన్నవించిన తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారుల సమక్షంలో ఆరోపించారు. అపరిశుభ్రత తో వ్యాధులు ప్రభలకముందే పాఠశాల మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఫిర్యాదు ద్వారా అధికారులను కోరారు. దీంతోపాటు గృహ నిర్మాణ, రెవెన్యూ, వ్యవసాయ పరమైన సమస్యలపై ప్రజావాణి ద్వారా దరఖాస్తులు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి లతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొనగా, మరికొన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొనక పోవడం గమనార్హం.

సిరిసిల్ల వార్త

కల్యాణలక్ష్మి పథకంపై స్టేను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో వేసిన కోర్టును ఉపసంహరించుకోవాలని మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా అన్నారు. సోమవారం కళ్యాణ లక్ష్మిపై హైకోర్టులో వేసిన కేసు పై నిరసనగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుల ఉమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఎన్నికల్లో ఎన్నో హామీలను ఇచ్చిన ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో పేద ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ,ముబారక్ వంటి పథకాలు ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. పేద ప్రజలకు కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను తొలగించే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పథకాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు స్టేను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, చేరాలా స్వాతి, మానస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని గాలిపెల్లి గ్రామానికి చెందిన మండల సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి తండ్రి మల్లుగారి భూపతి రెడ్డి ఆదివారం రాత్రి మరణించగా మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ సోమవారం కుటుంబాన్ని పరామర్శించారు.మల్లుగారి భూపతిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోజిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధ వేణు,బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నాగుల పంచమి వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలను నాగుల పంచమి వేడుకలు పురస్కరించుకొని పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే మహిళలు పుట్టల వద్దకు బారులు తీరి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు.

ఆగస్టు నెలలో టెండర్లు పూర్తి చేయాలి , సెప్టెంబర్ లో పనులు ప్రారంభించాలి

- గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి
- ఆగస్టు నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించాలి
- పుష్కరాల ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వారం పనుల పురోగతిని సమీక్షి ంచాలి
- గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై గోదావరి నది పరివాహక జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గోదావరి నది పరివాహక జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆగస్టు నెలాఖరులోగా అన్ని టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్‌లో పనులను ప్రారంభించాలని తెలిపారు. ఇందుకు అనుగుణంగా అధికారులు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగుతాయని, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం వచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, విద్యుత్, వైద్య సేవలు తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు వచ్చే టైర్1 ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులను నియమించాలని, అవసరమైన కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, దేవాదాయ, ఇరిగేషన్, టూరిజం, ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రధాన పుష్కర ప్రాంతాలకు అంతరాయం లేని రహదారి అనుసంధానం కల్పించాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ పనులను చేపట్టాలని తెలిపారు. పుష్కరాల కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.టైర్2 ప్రాంతాల్లో రూ.135 కోట్ల పనులుగ్ఫి2 ప్రాంతాల్లో చేపట్టాల్సి న పనులకు ప్రభుత్వం మొత్తం రూ.135 కోట్ల నిధులు కేటాయించిందని కమిషనర్ తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా ఖరారు చేసి టెండర్లు పిలవాలని, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు.పనులు త్వరగా ప్రారంభించాల్సిన ప్రాంతాల్లో అవసరమైతే షార్ట్ టెండర్లను నిర్వహించాలని తెలిపారు. లి1 ఖరారైన వెంటనే అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేసి పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి పనికి నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలని, ప్రతి వారం పనుల పురోగతిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో తలెత్తే చిన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు.ప్రధాన పుష్కర ప్రాంతాల్లో పనులు వేగవంతం చేయాలిభద్రాచలం, కాళేశ్వరం, ధర్మపురి, బాసర వంటి ప్రధాన పుష్కర ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. పుష్కరాల సమయానికి అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి అదనంగా రూ.15 కోట్ల నిధులు అవసరమని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ నిధులతో చేపట్టే 46 పనుల అమలు బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించాలని కోరారు.46 పనులకు విడివిడిగా పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తే జిల్లా స్థాయిలోనే టెండర్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులను ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే అవసరమైన భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులను అత్యవసరంగా మంజూరు చేయాలని కోరారు.జగిత్యాల జిల్లాలో టైర్1 పనుల పురోగతిఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురికి రూ.22.16 కోట్లు, కోటిలింగాలకు రూ.16.13 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఈ పనులు టెక్నికల్ ఎవాల్యుయేషన్ దశలో ఉన్నాయని, సెప్టెంబర్ 1, 2026 నుంచి పనులు ప్రారంభించి మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురికి రూ.10 కోట్లు, కోటిలింగాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తై లి1 ఖరారైన నేపథ్యంలో పనులు ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురిలో 10 పనులకు రూ.50.55 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ ప్రారంభ దశలో ఉందని, పనులను త్వరగా ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.టైర్2 పనులకు రూ.12 కోట్లుజగిత్యాల జిల్లాలో ఇరిగేషన్ శాఖకు టైర్2 పనుల కోసం రూ.12 కోట్ల నిధులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, టెండర్ ప్రక్రియలను వేగవంతం చేసి పుష్కరాల నాటికి అవసరమైన మౌలిక వసతులను సిద్ధం చేసేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, నిర్ణీత లక్ష్యాలు, గడువుల ప్రకారం పనులను పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని,ఆంజనేయ స్వామివారి దివ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమానికి,గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,వైదిక పండితులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో దుమాల లాస్య రంజిత్ దంపతుల నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవానికి లబ్ధిదారుల ఆహ్వానం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటిని లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం గృహ యజమానులకు నూతన వస్రాలు చీరను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ హోదాల నాయకులు,గ్రామస్తులు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడే బీర్పూర్ గుట్టపై అపూర్వ ఘట్టం..

చరిత్రలో తొలిసారిగా లక్ష్మీ నరసింహ స్వామికి గిరి ప్రదక్షిణ

బీర్‌పూర్ ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ గ్రామంలో వెలసిన సుమారు వెయ్యి సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం ఒక అరుదైన, పవిత్రమైన ఘట్టానికి వేదిక కానుంది. ఆలయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా, మొట్ట మొదటిసారిగా స్వామి వారి గుట్టకు భారీ స్థాయిలో గిరి ప్రదక్షిణ కార్యక్రమా న్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది.ఈ మహత్తర కార్యక్రమం అత్యంత పవిత్రమైన శ్రావణ మాసంలో, స్వామి వారి జన్మ నక్షత్రమైన ఖిస్వాతి నక్షత్రంఖి మరియు మంగళవారం కలిసి వచ్చిన పర్వదినాన జరగడం విశేషం.ఈరోజు ఉదయం 8 గంటలకు గుట్ట కింద ఉన్న స్వామి వారి రథ శాల నుండి ఈ గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుంది.ఈ చారిత్రాత్మక వేడుకలో భక్తులు, భజన బృందాలు మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, గిరి ప్రదక్షిణ చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తలు కోరారు. మొదటిసారి జరుగుతున్న ఈ కార్యక్రమంపై స్థానికుల్లో ఎంతో ఉత్సాహం నెలకొంది.

జగిత్యాల మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఔట్సోర్సింగ్ డ్రైవర్ బాలే రమేష్ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది.. ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై హైదరాబాద్లో జరగబోయే ధర్నాకు పోయేందుకు అనుమతించడం లేదని తీవ్ర మనస్థాపానికి గురైన బాలే రమేష్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఒంటిపై డిజిల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న తోటి సిబ్బంది అడ్డుకొని అతన్ని రక్షించారు.

రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థుల విజయకేతనం...

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని కళాభారతి, కరీంనగర్ బస్‌స్టాండ్ ఎదురుగా స్టార్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 16, 2026న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ 2026 సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో !! ఫిట్‌నెస్ సెంటర్, జమ్మికుంట విద్యార్థులు సత్తా చాటినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్, ఆల్ స్టైల్స్ తదితర విభాగాల్లో సోలో, డ్యూయెట్, గ్రూప్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో అద్ల అశ్విత ప్రథమ బహుమతి సాధించగా, సీనియర్ ఫోక్ సోలో విభాగంలో వి. భావన ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. జూనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో పి. ప్రకృతి ద్వితీయ బహుమతి, జూనియర్ ఫోక్ సోలో విభాగంలో కె. రసగ్న ద్వితీయ బహుమతి సాధించారు. జూనియర్ ఫోక్ డ్యూయెట్ విభాగంలో కె. రసగ్న, పి. ప్రకృతి జంట ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసంగి డాన్స్ స్టూడియో డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, ‘ఇప్పటివరకు మా ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు 15 రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో, అలాగే 2 జాతీయ స్థాయి నృత్య పోటీల్లో విజయాలను సొంతం చేసుకోవడం మాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. విద్యార్థులు ప్రతి పోటీలో తమ ప్రతిభను నిరూపించుకుంటూ వరుస విజయాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది” అని అన్నారు.‘ఈ విజయాల వెనుక విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందిస్తూ కృషి చేస్తున్న ప్రసంగి డాన్స్ మాస్టర్స్, ప్రసంగి, కె. రాజేష్ ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తమ పిల్లలను నిరంతరం ప్రోత్సహిస్తూ, పోటీలకు పంపిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని శ్రీలత తెలిపారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రసంగి డాన్స్ స్టూడియోతో పాటు జమ్మికుంటకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షి ంచారు. విద్యార్థుల విజయాల పట్ల స్టూడియో మాస్టర్లు, తల్లిదండ్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.



ఉద్దేశపూర్వకంగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసులు

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కాంగ్రెస్ నాయకుడు గూడూరి స్వామి రెడ్డి ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసులు వేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టుల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం హుజురాబాద్ పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన బండ శ్రీనివాస్ వారికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ...సుమారు రెండు దశాబ్దాలుగా నివేశన స్థలాల కోసం జర్నలిస్టులు అలుపెరగని పోరాటం చేశారని, వారి సంక్షేమాన్ని గుర్తించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా స్థలాలను కేటాయించిందని ఆయన గుర్తుచేశారు. జర్నలిస్టులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, అప్పులు తెచ్చి గూడు కట్టుకున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు అడ్డంకులు సృష్టించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన జర్నలిస్టులకు అండగా నిలవాల్సిన అధికార పార్టీ, వారి కలను చిదిమేసే కుట్రలు చేయడం శోచనీయమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై వివాదాలు సృష్టిస్తున్న గూడూరు స్వామిరెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, పెట్టిన అక్రమ కేసును ఎప్పుడు ఉపసంహరించుకుంటుందో తక్షణమే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పూర్తి న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో అండగా నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, ఎండి. గఫర్, సిర్సపల్లి సర్పంచ్ పోల్సని రామారావు, ఆమ్జద్, కౌన్సిలర్ లు కేసిరెడ్డి లావణ్య, ప్రతాప మంజుల, మారేపల్లి సుశీల, బిసి ఆజాది ఫెడరేషన్ నాయకులు జక్కని సంజయ్, బిసి జేఏసి అధ్యక్షులు సందేలా వెంకటేష్, నాయకులు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య, తదితరులు పాల్గొని జర్నలిస్టుల పోరాటానికి మద్దతు పలికారు.

ఉధృతమవుతున్న ఉద్యమం... వీణవంక జర్నలిస్టుల సంఘీభావం...హుజురాబాద్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు పొరుగు మండలాల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. రెండో రోజు దీక్షలో వీణవంక మండల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వివాదాన్ని పరిష్కరించాలని, లేనిపక్షంలో వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలు, వార్తలను సంపూర్ణంగా బహిష్కరిస్తామని హెచ్చరించారు. సమస్య కొలిక్కి వచ్చేవరకు ఉమ్మడి పోరాటం కొనసాగిస్తామని జర్నలిస్టు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ దీక్షా శిబిరంలో వీణవంక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జె. సతీష్, ప్రధాన కార్యదర్శి పి. శంకర్, ఎమ్మే సాజిద్, కార్యదర్శి పరశురాం, ఓరం సాగర్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నేతల నిరసన.....

తహశీల్దార్ కు వినతి పత్రం.

వీణవంక, ప్రభాత వార్త :

రాష్ట్ర హైకోర్టు కళ్యాణ లక్ష్మీ నీ రద్దు చేయాలని ఇచ్చిన తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మండల బి ఆర్ ఎస్ ఆధ్వర్యములో బి ఆర్ ఎస్ నేతలు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగి,మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి,సర్పంచులు దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,మండల కుమార్, రామిడి సంపత్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ సాదవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, సీనియర్ నేతలు కామిడి శ్రీనివాస్ రెడ్డి, గెల్లు మల్లయ్య,సంజీవ రెడ్డి, డెరైక్టర్ మధుసూదన్ రెడ్డి,యాసిన్,మధు తోపాటు వివిధ గ్రామాల నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి (70) మృతి చెందాడు.జమ్మికుంట పోలీస్ స్టేషన్ సమీపంలో గల పోస్ట్ ఆఫీస్ వద్ద అనారోగ్య పరిస్థితుల్లో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండగా స్థానికులు గమనించి జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి ఎంజీఎం ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్స కోసం తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని ఆచూకీ తెలిసిన వారు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జమ్మికుంట పోలీసులు సూచించారు.



ఆదర్శ గ్రామం కోసం అందరం కలిసికట్టుగా పాటుపడదాం... ..

మడిపల్లి గ్రామసభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

పార్టీలకతీతంగా, కులమతాలకతీతంగా గ్రామ ప్రజలంతా సంఘటితమై సమిష్టి కృషితో మడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఈ నెల 19న గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్ తెలిపారు.ఈ గ్రామసభకు యువకులు, మేధావులు, కుల సంఘాల సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు, పత్రికా విలేకరులు, గ్రామాభివృద్ధిపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఆమె పిలుపునిచ్చారు. ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న మడిపల్లి వాసులు సైతం తమ విలువైన సమయాన్ని కేటాయించి గ్రామసభకు హాజరు కావాలని కోరారు.బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఆరోగ్య కమిటీ, విద్యా కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ, పారిశుద్ధ్య కమిటీ తదితర 13 కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరు ఏదో ఒక కమిటీలో భాగస్వాములై గ్రామాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.క్రమశిక్షణ, ఐక్యత, పరస్పర సహకారం, బాధ్యతాయుతమైన భాగస్వామ్యంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్ఫూర్తికి అనుగుణంగా మడిపల్లిని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సర్పంచ్ కోరారు.చారిత్రక ప్రాధాన్యత కలిగిన మడిపల్లి గ్రామంలో వేల ఏళ్ల నాటి రాతియుగం అవశేషాలు ఇప్పటికీ ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ ప్రాంతంపై పురావస్తు శాఖ సమగ్ర పరిశోధనలు నిర్వహించి, రాతియుగం నాటి అవశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి, పరిశుభ్రత, ఐక్యత, స్వయం సమృద్ధి సాధిస్తూ మడిపల్లిని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్ పిలుపునిచ్చారు.

వైభవంగా నాగుల పంచమి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా ఘనంగా భక్తులు వైభవంగా వేడుకలను జరుపుకున్నారు.



సోమవారం నాగుల పంచమి సందర్భంగా నాగేంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయానికి తెల్లవారుజామునుండే భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా సందడి నెలకొంది. వందలాది మంది మహిళలు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టలో పాలు పోశారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు. ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి ప్రదక్షిణలు చేశారు. శ్రావణమాసంలో పంచమి తిథిన వచ్చే పంచమి రోజున పుట్టలో పాలు పోయడం మంచిదని భక్తుల అభిప్రాయం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాస్కర శర్మ, కూర్మాచలం మనోహర్, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజావాణిని పరిశీలించిన ఆర్డీవో

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని హుజురాబాద్ ఆర్టీవో నాయక్ వాడి జల కుమారి సందర్శించి పరిశీలించారు. హుజురాబాద్ మండలంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జరగగా 33 దరఖాస్తులు వచ్చినట్టు హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి జి. నర్సింగ రావు, తహశీల్దార్ జక్కని నరేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణికి విశేష స్పందన.

కమలాపూర్ లో తొలి రోజే 44 అర్జీలు

కమలాపూర్; ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం కమలాపూర్ మండలంలో తొలి రోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బాబు, తాసిల్దార్ సురేష్, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఎస్సై దిలీప్ తో, పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ఒకే వేదికపై కూర్చుని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు.తొలి రోజే మొత్తం 44 అర్జీలు అందాయి. వాటిలో హౌసింగ్ కు సంబంధించి 23, పంచాయతీరాజ్ కు 11, రెవెన్యూ కు 8, విద్యుత్ కు 2 అర్జీలు ఉన్నాయి. వచ్చిన ప్రతి అర్జీని అక్కడికక్కడే కంప్యూటర్ లో నమోదు చేసి, అర్జీదారులకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ ఇచ్చారు. దీంతో తమ దరఖాస్తు ఏ దశలో ఉందో ప్రజలు సులభంగా తెలుసుకోవచ్చు.ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ "ప్రజల సమస్యలు జిల్లా కేంద్రాల చుట్టూ తిరగకుండా మండల స్థాయిలోనే పరిష్కారం దొరకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి 1 వరకు అన్ని శాఖల అధికారులు ఇక్కడే అందుబాటులో ఉంటారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం. అర్జీలు ఇచ్చిన 15 రోజుల్లోగా పరిష్కారంపై చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.గతంలో చిన్న సమస్య కోసం కూడా ప్రజలు జిల్లాకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు మండల కేంద్రంలోనే అన్ని శాఖల అధికారులు ఒకే చోట ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మా సమస్యను నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం వచ్చింది" అని అర్జీదారులు సంతోషం తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, ఎస్సై దిలీప్, హౌసింగ్ ఏఈలు నరేష్, ఝాన్సీ తో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్య శాఖల అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

కమలాపూర్ లో బీఆర్ఎస్ ధర్నా, డిప్యూటీ తాసిల్దార్ కు వినతి

కమలాపూర్; ప్రభాతవార్త

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో కమలాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి/, షాదీ ముబారక్ పథకాలను నిలిపి వేసే కుట్రలు చేస్తుందని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసి, పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేద ఆడబిడ్డలకు మేనమామగా నిలిచారు. కళ్యాణలక్ష్మి/, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రతి పెళ్లికి లక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. దీంతో రాష్ట్రంలోని వేలాది పేద, బలహీన వర్గాల కుటుంబాలకు పెద్ద భారం తగ్గింది" అని తెలిపారు."ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణలక్ష్మి/తో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. పైగా ఇప్పుడు ఆ పథకాన్నే పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది పేదల పట్ల ద్రోహం" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు."తక్షణమే ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని కళ్యాణలక్ష్మి/, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలి. లేనిపక్షంలో బీఆర్ఎస్ శ్రేణులు మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయి" అని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పేరాల సంపత్ రావు,తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనారెడ్డి,నవీన్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్, వెంకటేశ్వర్లు, రవీందర్, అశోక్, చంద్రశేఖర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి.. .

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

నగరం నడిబొడ్డున సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో విగ్రహ పోస్టర్ ఆవిష్కరించి వీరస్వామి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టించాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాధించుకోవాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సభలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలు గీత వృత్తిదారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు. గత మూడు సంవత్సరాలుగా గీత వృత్తిదారుల ఎక్స్‌గ్రేషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని, జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలని, 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్స్‌గ్రేషియాను 2లక్షలకు పెంచాలని 5 లక్షల 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్ళి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది తిరిగి పునరుద్దర్నిచాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొననున్నట్లు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవికుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రేజిడెంట్ పల్ల సోమన్న గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నన్న బిక్షపతి గౌడ్, రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు పొందిన మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి,ఆర్ఐ భాస్కర్ ని ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడిన ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న జమ్మికుంట మున్సిపల్ అధికారులు మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి,ఆర్ఐ భాస్కర్ లకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ మేనేజర్ రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్ అవార్డ్స్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని రానున్న రోజులలో ప్రజలకు మరింత సేవను అందించి ఉన్నత స్థానంలో ఉండి మరిన్ని ఇలాంటి అవార్డ్స్ అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకమారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ గౌరవ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్), హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దార్ కు వినతి పత్రం



అందించారు. సోమవారం ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), జిల్లా సహకార సంఘం ఉపాధ్యక్షులు పింగళి రమేష్, సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావులు హాజరై మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి/ – షాదీ ముబారక్ పథకాల అమలును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేయూత, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్స్ పెంచి ఇస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలు హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, చింతల శ్రీనివాస్, ఫిరోజ్, పార్టీ నాయకులు బచ్చు శివ కుమార్, మిస రవి, రాజేశ్వర్ రావు, కొమ్ము నరేష్, జానీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా నాగ పంచమి వేడుకలు.....

ఆలయాల్లో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక శోభ.....

నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమ వారం నాగపంచమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగదేవతకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. వేకువ జామునే ఆలయ అర్చకులు స్వామివారికి పవిత్ర నది జలాలు పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు.నాగేంద్ర స్వామి పుట్టను పువ్వులు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో మహిళలు భక్తులు ఆలయా లకు తరలి రావడంతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రావణ మాసంలో లభించే పవిత్ర వాతావరణంలో మహిళా భక్తులు పుట్టలో పాలు పోసి పసుపు కుంకుమ పువ్వులతో నాగేంద్ర స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. సంతాన ప్రాప్తి సర్ప దోష నివారణ కోసం ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. స్వామివారికి చిమ్మిలి చలిమిడి వడపప్పులను నైవేద్యంగా సమర్పించి భక్తి పూర్వకంగా మంగళహారతులు ఇచ్చారు. వేడుకలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు భక్తుల క్యూలైన్ల నిర్వహణతో పాటు మంచినీటి సదు పాయం ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణాలు ఓం నాగేంద్ర స్వామియే నమః అనే నామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి.



ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి



పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలతో ప్రజావాణి నిర్వహాపెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. బాధితుల నుండి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. స్వయంగా వినతులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు ఊరట కలిగించేలా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి పరిపాలన కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వినతులను ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి ఉదయ్ నగర్‌కు చెందిన వికలాంగురాలు కే నర్సమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, ఖాళీగా ఉన్న ఇండ్లను కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకకు చెందిన పక్షవాత బాధితుడు కోండ్ర అశోక్ తన భార్యకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరగా వారధి సొసైటీకి పంపించారు. పెద్దపల్లి మండలం కాపులపల్లికి చెందిన పి శంకర్ వృద్ధాప్య పెన్షన్ కోరగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని విచారణ చేయాలని ఆదేశించారు. జూలపల్లి మండలం కాచాపూర్‌కు చెందిన పి కొమురయ్య సాదాబైనామా దరఖాస్తులో వివరాలు సరిచేసి భూమి సమస్య పరిష్కరించాలని కోరగా తహసిల్దార్‌ను చర్యలు తీసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కూల్చివేతలపై అఖిలపక్షంతో నిజనిర్ధారణ చేయాలి

వికాసం పేరుతో విధ్వంసం వద్దు

గోదావరిఖని, ప్రభాత వార్త:

.....రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చివేతలు, పునర్నిర్మాణాలపై స్పష్టత లేకుండా వ్యవహరిస్తున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. ఒకవైపు నిర్మాణాలు కూల్చివేస్తూ.. మరోవైపు మళ్లీ నిర్మించుకోవచ్చంటూ మోఖిక హామీలు ఇవ్వడం, ఆ తర్వాత వాటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కూల్చివేతలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సమగ్రంగా నిజనిర్ధారణ చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్, ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, తిలక్‌నగర్ శాఖ కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ మాట్లాడారు.ఎల్‌బీనగర్‌లో ముందే విచారణ ఎందుకు చేయలేదు?ఎల్‌బీనగర్ కాంప్లెక్స్ నిర్మాణాలను అక్రమమంటూ ఎలాంటి సమగ్ర విచారణ చేయకుండానే హుటాహుటిన కూల్చివేశారని సీపీఐ నాయకులు ఆరోపించారు. కూల్చివేత అనంతరం బాధితులతో మాట్లాడి వారికి గదులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నిర్మాణాలు అక్రమమా? నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయా? అన్నది ముందుగానే పరిశీలించి ఉంటే కూల్చివేతతో ప్రజలకు నష్టం జరిగేది కాదని పేర్కొన్నారు. కూల్చివేసిన నిర్మాణాలకు పరిహారం ఎవరు చెల్లిస్తారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.గదుల కేటాయింపుపై



అనుమానాలుకాంప్లెక్స్‌లో గదుల కేటాయింపు విషయంలో పారదర్శకత కనిపించడం లేదని నాయకులు విమర్శించారు. యజమానులు, అద్దెదారులు ఎవరికి గదులు కేటాయించారు? ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు? అన్న వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. కార్పొరేషన్ అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ గదుల కేటాయింపునకు అనుసరించిన విధివిధానాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.కూల్చివేత సమయంలో అద్దెదారులు ఉపాధి కోల్పోతున్నందున వారికి గదులు ఇస్తామని ప్రకటించారని, అయితే ప్రస్తుతం కొందరు యజమానులకు, కొందరు అద్దెదారులకు మాత్రమే గదులు దక్కాయని ఆరోపించారు. అసలు అర్హులను పక్కనపెట్టి ఇతరులకు ప్రయోజనం కల్పించారనే ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు.35 గదులతో అందరికీ న్యాయం చేయాలిఎల్‌బీనగర్ కాంప్లెక్స్ కోసం పలువురు బాధితులు తమ డబ్బును పెట్టుబడిగా పెట్టారని, వారిని మరింత నష్టపరిచేలా వ్యవహరించవద్దని సీపీఐ నాయకులు అన్నారు. అవసరమైతే అదనపు స్థలం కేటాయించి అర్హులైన వారందరికీ గదులు కల్పించాలని కోరారు. యజమానులకు ఒక గది, ఉపాధి కోల్పోయిన అద్దెదారులకు ఒక్కొక్కరికి ఒక గది చొప్పున సుమారు 35 గదులు కేటాయించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.అన్ని ప్రాంతాల్లో అఖిలపక్ష విచారఎల్‌బీనగర్‌తోపాటు తిలక్‌నగర్, రాజేష్ థియేటర్, బస్టాండ్ కాలనీ, ఓల్డ్ అశోక్ తదితర ప్రాంతాల్లోని నిర్మాణాలు, కూల్చివేతలపై కూడా అఖిలపక్షంతో విచారణ చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రాజేష్ థియేటర్ వద్ద నిర్మాణాలు చేపడుతున్న వారికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారా? లేదా? అనే విషయాన్ని ఎమ్మెల్యే స్పష్టం చేయాలని కోరారు.తిలక్‌నగర్ సెంటర్‌లో నిర్మాణాలు చేపట్టవద్దని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో భవిష్యత్తులో అక్కడ నిర్మాణాలు జరిగితే వాటిని మరో సంస్థ కూల్చివేసిన సందర్భంలో బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ప్రజలకు ముందుగానే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.లబ్ధిదారుల జాబితా ప్రకటించాలికాంప్లెక్స్‌ల్లో గదులు పొందిన లబ్ధిదారుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ఎమ్మెల్యే స్వయంగా వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. అధికారుల మాటలు, ప్రజాప్రతినిధుల హామీల మధ్య అయోమయానికి గురవుతున్న ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.సమావేశంలో సీపీఐ నాయకులు ఆశాల నవీన్, అబ్దుల్ కరీం, గంగారపు చంద్రయ్య, బూడిది మల్లేష్, సాదుల శివ, ఈశ్వర్, అనూప్‌సాయి, బాధితులు దశరథం, రమేష్, శ్రీనివాస్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



నేడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



గోదావరిఖని,ప్రభాత వార్త:

.....తెలంగాణ సాయుధ పోరాటానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం రామగుండంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. రామగుండం బీ పవర్‌హౌస్ గడ్డ వద్ద ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రాంగణంలో ఉదయం వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గౌడ బంధువులతోపాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అధికారికంగా జయంతి వేడుకలుసర్వాయి పాపన్న గౌడ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించడం గౌడ సమాజానికి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. వేడుకలకు హాజరుకావాలని కోరుతూ గౌడ సంఘం నాయకులు మేయర్ మహంకాళి స్వామిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, కోట రవి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, నాగభూషణ్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, గోపగోని నవీన్ గౌడ్, కార్పొరేటర్లు బొడిగ భరత్ గౌడ్, బాలసాని తిరుపతి గౌడ్, శ్రీశెట్టి సతీష్ గౌడ్ పాల్గొన్నారు.గోప జిల్లా అధ్యక్షుడు మండ రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బంధారపు యాదగిరి గౌడ్, జిల్లా కోశాధికారి కొక్కిస దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అరుదైన వైద్య చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. జిల్లాకు చెందిన 23 సంవత్సరాల గర్భిణికి థ్రాంబోసైటోపీనియా సమస్యతో ప్లేట్‌లెట్ కౌంట్ 50000 వరకు మాత్రమే ఉండగా, పర్యవేక్షణ చేసి ప్లేట్‌లెట్లు ఎక్కించి సురక్షితంగా ప్రసవం నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. అలాగే ఇందారం గ్రామానికి చెందిన 37 సంవత్సరాల మహిళ తీవ్రమైన ఆస్టియోఆర్థ్రైటిస్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెకు హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. ఈ వైద్య సేవల్లో ఆర్థోపెడిషన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా డాక్టర్ స్వాతి పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని, ఓటి సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం, 2 డి ఎకో, లాప్రోస్కోపిక్, యూరాలజీ, రూట్ కెనాల్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఇబ్బందులు ఉంటే నేరుగా సూపరింటెండెంట్‌ను కలవవచ్చని పేర్కొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆగస్టు 18వ తేదీన మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9:30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, బహుజనుల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, ఆయన చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. ఈ జయంతి వేడుకలకు జిల్లాలోని బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- మల్యాల గ్రామపంచాయతీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మల్యాల ,ప్రభాతవార్త:



మల్యాల మేజర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన 48 నూతన సీసీ కెమెరాలను సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,నేటి ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని . ప్రజలు వ్యక్తిగత భద్రతకు కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు, అన్ని పట్టణాలు, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నేరాల అదుపుతోపాటు నేరస్తులను పట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా, ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలని. ప్రతి వీధిలో కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోందనీ అన్నారు. దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనల్లో నిందితుల కదలికలు ,రికార్డ్ వల్ల నేరస్తులను పట్టుకొని శిక్షించడం జరుగుతుందన్నారు, మల్యాల పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన పంచాయతీ పాలకవర్గాన్ను ఎస్పీ అభినందించారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, మల్యాల సిఐ రాజ్ కుమార్, ఎస్సై సందీప్, పంచాయతీ ఈవో శ్రీకాంత్, ఉప సర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల సీ.ఐ రాజ్ కుమార్,ఎస్.ఐ సందీప్, గ్రామ సర్పంచ్ బోట్ల జయ ప్రసాద్, ఉప సర్పంచ్ కట్కం వినయ్, వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం నాడు జరిగిన సింగిల్ విండో పాలకవర్గం అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతులకు అందే ఎరువులు విత్తనాలు పంపిణీ మరింత సులభతరం చేయడంపై నూతన కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానన్నారు. అనంతరం నూతన చైర్మన్ కోల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పజెప్పినందుకు ఎమ్మెల్యే సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను, పాలకవర్గం ముందుండి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పుల అంజనీ ప్రసాద్, ఎలకపల్లి లచ్చయ్య, చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి పై కాంగ్రెస్ కుట్రని నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట బి.ఆర్.ఎస్ ధర్నా

చొప్పదండి,ప్రభాతవార్త:



కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రను నిరసిస్తూ చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. తక్షణమే హైకోర్టులో కౌంటర్ పిటిషన్ వేసి ఈ రెండు పథకాలను యధావిధిగా కొనసాగించేందుకు కృషిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, సీనియర్ నాయకులు మాచర్ల వినయ్ కుమార్, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, నాలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, కొత్తూరి నరేష్, గాండ్ల లక్ష్మణ్, మారం యువరాజ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, ఎండి అజ్జు, ఎండి జహీర్, పెద్దెల్లి అనిల్, శ్రీకాంత్, వడ్ల కొండ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ కొనసాగించాలని నిరసన

రామడుగు,ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ఆదేశాల మేరకు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు రామడుగు ఎమ్మార్వో కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఒంటెల వెంకటరమణారెడ్డి,గంట్ల జితేందర్‌రెడ్డి,నాగి శేఖర్, వంచ మహేందర్ రెడ్డి సైన్ లో కరుణాకర్ , గంట్ల రవీందర్ రెడ్డి పూడూరు మల్లేశం, గంట్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తాంజనేయ వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని విజయనగరం లో గల భక్తాంజనేయ దేవాలయంలో 34వ వార్షికోత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ మేరకు ఉదయం ఆలయం నుండి నగర సంకీర్తన, పంచామృత అభిషేకాలు, వార్షికోత్సవ మంటప పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



తక్షణమే పంది వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వినతిపత్రం

- యువజన సంఘాల అధ్యక్షులు అజయ్ కుమార్

చొప్పదండి, ప్రభాతవార్త:



ఆర్నకొండ నుండి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రాగంపేట పందివాగు వద్ద వర్షం పడితే చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని రాకపోకలు బంద్ అవుతాయి, తక్షణమే పంది వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో పాటు రోడ్డు పనులను వేగవంతం చేయాలని యువజన సంఘాల సమితి అధ్యక్షులు, వెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అజయ్ కుమార్ అందజేశారు. సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పంది వాగు నిర్మాణం చేపట్టినట్లయితే రాగంపేట రేవెల్లి పెద్దకురంపల్లె దేశాయిపేట గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా నిర్మాణం చేపడితే బాగుంటాందని, ఈ రోడ్డు పనులలో పంది వాగు బ్రిడ్జికి ఎలాంటి డబ్బులు కేటాయించకపోవడం బాధాకరమని వెంటనే డబ్బులు కేటాయించి పనులు చేపట్టాలని రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ అదనపు కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు.

మల్యాల లో ఘనంగా నాగ పంచమి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలో శ్రావణ సోమవారం నాగ పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా, మేడం పల్లి లోని వరప్రసాద శివ నాగ దేవత ఆలయం తో పాటు పలు గ్రామాలలో మహిళలు తమ పిల్ల పాపలతో కలిసి సమీప ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం నాగదేవత విగ్రహాలు,పుట్టల లోపాలు పోసి నైవేద్యాలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు.

కాయిత శంకర్ వర్ధంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కాయిత శంకర్ 19 వ వర్ధంతి సందర్భంగా సోమవారం కుమారులు కాయిత వంశీ , కాయిత సాయి కలిసి గ్రామంలోని రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య , దుశాంత్ రెడ్డి , పలోజీ వెంకటరమణ, గుంట ఐలయ్య , నాగసముద్రాల అశోక్ , సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం
-3 తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ పేర్కొన్నారు సోమవారం బోయినపల్లి మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 32 నెలలు పూర్తయిన పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకోలేకపోతున్నదని ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ లోనే 6 డి ఏ లు పెండింగ్లో ఉన్నాయని అని, పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే



అమలు చేయాలని, కేజీబీవీ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, 2003 డి ఎస్ సీ వారికి తక్షణమే పాతపెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వొడ్నాల జగన్మోహన్, మండల అధ్యక్షులు బొల్గం శ్రీనివాస్ మోహనకృష్ణ, వెంకట్రావు, మధుసుదన్, నరేందర్, ప్రవీణ్, రాజశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుంది

- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ఆరోపణ
- కళ్యాణ లక్షి ్మ పథకాన్ని ఎత్తివేయద్దని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్ర పన్నుతున్న సీఎం రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు వేములవాడ తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ చౌక్ లో నిరసన వ్యక్తం చేసి, ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వచ్చి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ మహిళల పట్ల చూపుతున్న వైఖరిని కండిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల నిర్వీర్యానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతి,అనిత,లావణ్య,నాయకులు రామతీర్థపు రాజు, ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గూడూరి మధు, సిరిగిరి రాంచందర్, వాసాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తొలిసారిగా మండల ప్రజావాణి ప్రారంభం

- మొదటి రోజే 5 దరఖాస్తుల స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి ఎంపీడీఓ ఆదేశం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం అత్యంత పారదర్శకంగా మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు.ఈ రోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 5 దరఖాస్తులు నమోదైనట్లు వేములవాడ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు

రెవెన్యూ శాఖ: భూ సమస్యలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, మరియు ఇతర భూ పరిపాలన సంబంధిత అంశాలపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ కు 1 దరఖాస్తు అందింది... ఇందిరమ్మ గృహాలు: నిరుపేదలకు ఇండ్ల మంజూరు, గృహ నిర్మాణ నిధుల విడుదల కోరుతూ అత్యధికంగా 4 దరఖాస్తులు వచ్చాయి.

జయవరంకు తప్పని లోవోల్టేజ్ తిప్పలు

విద్యుత్ అధికారుల నిరక్ష ్యంపై సర్పంచ్ ఆగ్రహం

వేములవాడ రూరల్ , ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామాన్ని లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. విద్యుత్ సరఫరాలో నిత్యం తలెత్తుతున్న ఇబ్బందులపై ఎస్పీడీసీఎల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామ సర్పంచ్ ఏండ్రియాల ప్రసాద్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ అవసరాలు విపరీతంగా పెరిగినప్పటికీ, ఇప్పటికీ కేవలం రెండు 15 కేవీ ఇన్సులేటర్లతోనే నెట్టుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల నిత్యం లోవోల్టేజ్ సమస్య తలెత్తి ఊరిలో ఎప్పుడు కరెంట్ పోతుందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో తక్షణమే 25



త్వరితగతిన పరిష్కరిస్తాం ఎంపీడీఓ శ్రీనివాస్

ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. నిర్దేశిత కాలపరిమితిలోగా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, వ్యవసాయ అధికారి వినీతా రెడ్డి, ఆర్ఐ రమేష్, ఇతర మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది అర్జీదారులు పాల్గొన్నారు.



కేవీ ఇన్సులేటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ సంబంధిత ఏఈ కి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా కనీస స్పందన కరువైందని ఆయన మండిపడ్డారు. అధికారుల అలసత్వం మరియు నిరక్ష్య వైఖరి కారణంగా గ్రామంలోని పాడి రైతులు, విద్యార్థులు, గృహ వినియోగదారులు నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జయవరం గ్రామానికి 25 కేవీ ఇన్సులేటర్లను మంజూరు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు స్పందించకపోతే గ్రామస్తులందరితో కలిసి భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని సర్పంచ్ ఏండ్రియాల ప్రసాద్ హెచ్చరించారు.

ఘనంగా నాగులచవితి వేడుకలు

రుద్రంగి,ప్రభాతవార్త:

నాగులచవితి సందర్భం గా సోమవారం రుద్రంగి మండలంలో నాగులచవితి వేడుకలను మహిళలు ఘనంగా చేసుకున్నారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారికి శుభం కలుగుతుందనే నమ్మకం. మహిళలు మంగళకరంగా స్నానమాచరించి



పుట్టలో పాలుపోసి నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గండి శ్రీ వెంకటేశ్వర ఆలయం, శివాలయం, మహాలక్ష్మీ వీదిలో రెడ్డి ఫంక్షన్ హల్ల వద్ద పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసారు.



ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినిగం చేసుకోవాలి

ఎంపీడీవో అధికారి రాధ

చందుర్తి ,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని . చందుర్తి ఎంపీడీవో (ప్రజావాణి నోడల్ అధికారి) రాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మండల ప్రజల సౌకర్యం కోసం మండల స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు. తహసిల్దార్ భూపతి మాట్లాడుతూ మండల ప్రజలు తమ తమ సమస్యలను ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఆన్ లైన్ చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుం దన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాల కు సంబంధించిన సమస్యపై మాజీ ఎంపీటీసీ గడ్డం రణధీర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అలాగే రామన్నపేట గ్రామానికి చెందిన భూ సమస్యపై మరో దరఖాస్తు వచ్చింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్. వైద్యాధికారి వేణుమాధవ్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీడి కార్మికులకు ఫించన్ ఇవ్వాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం బీడీ కార్మికులకు, వృద్ధులకు ఫించన్ అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కనగర్తి గ్రామంలో బీడీ కార్మికులతో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన వారందరికీ ఫించన్లు అందిస్తామని చెప్పి, ఇప్పుడు కొరీలు పెడుతూ ఇవ్వడం సరికాదన్నారు. ప్రధానంగా వృద్ధాప్య, బీడీ కార్మికులకు ఫించన్ దరఖాస్తుకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్ ఇవ్వకపోతే అందోళన చేపడతామని హెచ్చరించారు. ఇక్కడ బీడీకార్మికులు ఉన్నారు.

చందుర్తి మండలంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

చందుర్తి: ప్రభాతవార్త :

ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు చందుర్తి మండలంలో సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రచురించారు. చందుర్తి తాహా సిల్దార్ భూపతి నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు. జిపిఓలు ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్ కేంద్రాలలో ముసా యిదా ఓటర్ల జాబితాను బిఎల్ఓ లకు అందజేశారు. ఇటీవల నిర్వహించిన సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా పొందుపరిచిన ఓటర్ జాబితాను పోలింగ్ కేంద్రాల్లో ప్రచురించారు. ఈ ఓటర్ జాబితాలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తాహాసిల్దార్ భూపతి తెలిపారు,

నాగారం గ్రామంలో మద్యపాన నిషేధం. పంచాయతీ తీర్మానం

గ్రామం లో మద్యం అమ్మితే రూ.5౦ వేలు ఫైన్ మద్యం అమ్మినట్టు తెలిపితే రూ.5వేలు రూపాయల పారితోషకం

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో మద్యం అమ్మకాలు చేయడానికి నిషేధిస్తూ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం తీర్మానం సోమవారం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధ తీర్మాన కాపీలను మంథని ఎస్సై సందీప్ కుమార్, ఎక్సైజ్ పోలీస్ అధికారులకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి తీర్మాన కాపీని అందజేశారు.



ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు 6 ఉన్నాయని ఈ బెల్ట్ షాపుల వల్ల గ్రామ ప్రజలు, యువత మద్యం మత్తుకు అలవాటై ఆర్థికంగా ఆరోగ్య పరంగా తీవ్ర నష్టాల పాలవుతున్నారని, తాగుడు కు బానిసై తమ కుటుంబాలలో వివిధ గొడవలకు తెగ బడుతున్నారని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో యువత మద్యం మత్తుకు బానిసై భార్యలను తల్లిదండ్రులను కొట్టడం తిట్టడం లాంటి పనులు చేస్తూ యువత పెడదారి పడుతున్నారని ప్రజల విన్నపం మేరకు గ్రామ సభలో మద్యపాన నిషేధంపై గ్రామ ప్రజలందరి సమక్షంలో నిర్ణయం తీసుకొని ఒక తీర్మానం చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే రూ. 50 వేలు ఫైన్ విధిస్తామని మద్యం అమ్ముతున్నట్టు ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే వారికి రూ. 5 వేలు పారితోషకం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పాలక వర్గ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎరుకల లలిత, వార్డు సభ్యులు బూడిద తిరుపతి, ఎరుకల రాజశేఖర్, దాసరి రవీందర్, బూడిద శ్రీకాంత్, జక్కుల భాగ్యలక్ష్మి తోకల శైలజ, అనసూయ, సత్తమ్మ గ్రామ వివో అధ్యక్షురాలు ఎరుకల జ్యోతి పాల్గొన్నారు.

మధ్యపాన నిషేధానికి అడుగులు వేస్తున్న మంథని మండలం

గ్రామాల్లో పెరుగుతున్న చైతన్యం

మద్యపానానికి దూరమవుతున్న యువత

మంథని ప్రభాతవార్త :

మద్యపాన సేవించడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని అదే విధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉండటంతో అందుబాటులోకి మద్యం దొరకడంతో గ్రామాల్లోని ప్రజలు బానిసలుగా మారుతున్నారని భావించిన మంథని మండల ప్రజలు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు లతో పాటు మద్యం విక్రయాలు నిలువేయడానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో తొలుత సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో మద్యపాన నిషేధంతో పాటు బెల్టు షాపుల నిషేధాన్ని విధించి దానిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. దుబ్బ పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకున్న మండలంలోని అనేక గ్రామాలు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిషేధాన్ని అమలులోకి



తీసుకువచ్చాయి. దుబ్బపెల్లి గ్రామంలో బెల్ట్ షాప్ లు మద్యనిషేధం విధించిన తర్వాత దీన్ని స్ఫూర్తిగా తీసుకొని సూరయ్య పల్లి గ్రామం, ఏక్లాస్పూర్ గ్రామం, మల్లేపల్లి గ్రామం, కాకర్ల పల్లె గ్రామం, కన్నాల గ్రామం బెల్ట్ షాపులు మూసి వేయడానికి మద్యపాన నిషేధానికి గ్రామపంచాయతీలు ప్రజల సమక్షంలో తీర్మానం చేస్తూ వాటిని అమలు చేస్తున్నాయి. ఇదే దారిలో నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి సోమవారం గ్రామ ప్రజల సమక్షంలో గ్రామంలో బెల్ట్ షాప్ ల నిషేధంతో పాటు మద్య నిషేధాన్ని విధించాయి. మండలంలోని ఒక్కొక్క గ్రామంలో మద్యనిషేధాన్ని స్వచ్ఛందంగా గ్రామపంచాయతీలు అమలు చేస్తుండడం ఎంతో అభినందనీయం. గ్రామపంచాయతీలు మద్యపానం నిషేధాన్ని అమలు చేస్తూ దానికి సంబంధించిన తీర్మాన కాపీలను ఎక్సైజ్ శాఖతోపాటు పోలీస్ శాఖకు కూడా అందించారు. పోలీసులు మద్యపానం నిషేధాన్ని విధించిన గ్రామాల ప్రజా ప్రతినిధులను అభినందిస్తున్నారు. మద్యం విచ్చలవిడిగా గ్రామాల్లో లభ్యం కావడంతో నిత్యం గ్రామాల్లో గొడవలు జరగడంతో పాటు ఆర్థికపరమైన ఇబ్బందులు కూడా ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యపాన నిషేధం మూలంగా గ్రామాల్లో గొడవలు తగ్గిపోవడంతో పాటు ఆర్థికంగా ప్రజలు కొంత మేరకు బలపడుతున్నారు. ఇలాంటి గ్రామాలను ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

తహసీల్దార్ కార్యాలయంలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు

మంథని ప్రభాతవార్త :

డివిజన్ కేంద్రమైన మంథని తహసిల్దార్ కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతో ఇక్కడికి వచ్చే ప్రజలు లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు పదుల సంఖ్యలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వలన లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న రిజిస్ట్రేషన్ కోసం వస్తున్న రైతులు, మహిళలు, సీనియర్ సిటీజన్లు గంటల కొద్దీ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద నిలబడే పరిస్థితి ఏర్పడింది. వసతులు లేకుండానే తహసీల్దార్ కార్యాలయం షిఫ్ట్ చేసి హాస్టల్ భవనంలో నిర్వహిస్తున్న



తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజలకు, రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారికి కనీసం కూర్చునే కుర్చీలు కూడా లేవు. ఆఫీస్ బోర్డు కూడా కనిపించకుండా చెట్లలో ఏర్పాటు చేశారు. మంథని తహసీల్దార్ కార్యాలయంలో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో మాత్రం అధికారులు విఫలం అయ్యారు. రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఛాంబర్, ఏసీ తో పాటు రైతులు, మహిళలు సీనియర్ సిటిజెన్ల కోసం ఫర్నిచర్, వాటర్ సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తమ కోసం మాత్రం ప్రత్యేక ఛాంబర్లు అధికారులు ఏర్పాటు చేసుకోవడం విశేషం. జిల్లాలో మంథని నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంటుందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గం కావడం తో ప్రభుత్వ కార్యాలయాలు, అద్దె కార్యాలయాలు మంచి వసతులతో పాటు సుందరీకరణగా తీర్చి దిద్దు తారనుకున్న మంథని ప్రజలకు నిరాశే మిగులుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మంథని తహసీల్దార్ కార్యాలయంలో వసతులు మెరుగు పరచాలని పలువురు ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రాజాపూర్ భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి యజమాన్యం భూనిర్వాసి తులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని వెంటనే సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూనిర్వా సితుల న్యాయమైన డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేశా రు. భూముల రికార్డులను పరిశీలించి, పెండిం గ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే చేర్చాలని, పునరావా సం, ఉద్యోగాలు, ఇళ్ల స్థలాలు మరియు ఇతర హామీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలని కోరారు. ప్రజల భూములను తీసుకుని సంస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు, ఆ భూముల యజమానులైన నిర్వాసిత కుటుంబాల సంక్షేమా న్ని విస్మరించడం అన్యాయమని మొలుమూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించకపోతే, రాజాపూర్ భూనిర్వాసి తులతో కలిసి సమస్యలను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం తో పాటు, ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా నిలుస్తా మని, అధికారులు సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ, సెంటనరికాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, మూగ మల్లేష్, బొడ్డు సారయ్య పాల్గొన్నారు.



దేవాలయాల వద్ద పారిశుధ్య పనులు

మంథని ప్రభాతవార్త :

పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బోయిని పేటలో గల బాలవీర హనుమాన్ దేవాలయం, కాలింగారమ్మ దేవాలయం తో పాటు నాగులమ్మ దేవాలయాలకు తరలివస్తున్నారని ఈ దేవాలయాల వద్ద భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా సోమవారం పారిశుద్ధ పనులను చేపట్టారు . మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలతక్రాంతి ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసంలో దేవాలయాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , యేల్లంకి వంశీధర్ , నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గొల్లగూడెం లో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ప్రాంత ప్రజలు డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయించి గొల్లగూడెం ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ పాలకవర్గం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత గారు డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , యేల్లంకి వంశీధర్ , నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపేందుకే రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ముత్తారం ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మొదటి సారిగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఇందులో భూ సమస్యపై, హార్టికల్చర్‌లపై మొత్తం 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందులో 7 శాఖల అధికారులు పాల్గొనకపోవడం గమనార్హం. కాగా అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, పలు శాఖల అధికారులున్నారు.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

మండలంలో సోమవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్ష పంచమి సందర్భంగా నాగుల చవితి వేడుకలను నిర్వహించారు.నాగుల పంచమి హిందువులకు చాలా పవిత్రమైన పండుగ నాగదేవతను పలువురు మహిళలు పూజించారు. పన్నూరు, కల్వచర్ల, రత్నాపూర్, సెంటనరీ కాలనీ ,బేగంపేట , సుందిళ్ల, ముస్త్యాల,తదితర గ్రామాల్లో పుట్టల వద్ద పూజలు చేసి పసుపు, కుంకుమ, పువ్వులు, కొబ్బరికాయ కొట్టి పాలతో అభిషేకం చేశారు. సంతానం కోసం సర్పదోషం రాహువు కేతు దోషం పోవడానికి మొక్కులు మొక్కుకు న్నారు.

బుగ్గారంకు మరో 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి

బుగ్గారం ప్రజావాణిలో చుక్క గంగారెడ్డి విజ్ఞాపనలు

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారంలో నిర్మించిన డబల్ రోడ్డు పనులు నాణ్యత లేవని, నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, వాటితో ప్రజల కు రూ.300 కోట్ల నష్టం జరిగిందని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు.బుగ్గారం గ్రామానికి మరో రెండు వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సోమవారం జరిగిన బుగ్గారం మండల ప్రజావాణిలో నోడల్ అధికారి అయిన ఎంపిడివో యం. సుమంత్ కు విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి ఫీజులు (రుసుములు) తీసుకోకుండా ఉచితంగా గృహ నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేయాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల బకాయిలు వెంటనే ప్రభుత్వం ద్వారా చెల్లించి లబ్ధిదారులను అప్పుల బారి నుండి కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బుగ్గారం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ రోడ్డు, ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణాలు నాణ్యతా లోపం, నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని ఆయన ఆరోపిస్తూ మండల ప్రజా వాణిలో పిర్యాదు చేశారు. కాంట్రాక్టర్లు చేసిన తప్పుడు పనుల కారణంగా రోడ్డు ఎత్తు లేచి ఇండ్లు, ఖాళీగా ఉన్న ఇండ్ల స్థలాలు అన్నీ లోతట్టు ప్రాంతాలకు గురయ్యాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా లోపంతో కాంట్రాక్టర్లు చేసిన తప్పుడు పనుల వలన, గ్రామస్తులు పిర్యాదులు చేసినా అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన బుగ్గారం గ్రామ ప్రజలకు రూ.300 కోట్ల నష్టం



జరిగిందని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. కాంట్రాక్టర్లపై, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని నష్టపోయిన ఇండ్లకు, ఇండ్ల స్థలాల వారికి తగు నష్ట పరిహారం చెల్లించాలని చుక్క గంగారెడ్డి కోరారు. బుగ్గారంలోని పడమటి వాడ అంగన్ వాడి భవనం, పడమటివాడ మహిళా వివో భవనం కొరకు, మండల మహిళా సమైఖ్య భవనం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఆయన కోరారు. బుగ్గారం శివారులోని సర్వే నంబర్ 729, 730 లలో గల 222 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే వెలికి తీసి ఈ భవనాలకు కేటాయించాలని ప్రజావాణిలో అధికారులను చుక్క గంగారెడ్డి కోరారు. బుగ్గారం తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపివో బింగి సురేష్ లు ఈ విజ్ఞాపనలను పరిశీలించారు. ఆయా శాఖలకు బదిలీ చేసి నెల రోజులలోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నానో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

బుగ్గారం ప్రభాతవార్త



అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ నిర్వహించే శిక్షణలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో సోమవారం రోజున రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. నానో ఎరువుల ప్రోత్సహం మరియు వాటి వలన రైతులకు కలిగే లాభాలు, ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ అప్ ద్వారా ఎరువుల బుకింగ్. మన దేశంలో నానో ఎరువులు మొట్ట మొదటిగా ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ వారు ప్రవేశ పెట్టిన నానో యూరియాతో మొదలైంది అని వ్యవసాయాధికారి అక్షిత తెలిపారు. ప్రస్తుతం మన దేశంలో నానో ఎరువులు నానో యూరియా మరియు నానో డి ఏ పి రూపంలో అందుబాటులో ఉన్నాయి.సాధారణ యూరియా వాడకంతో కేవలం 2530 శాతం వరకు నత్రజని మాత్రమే మొక్కకు లభిస్తుంది. నానో యూరియా వాడుకతో 8085 శాతం వరకు నత్రజని మొక్కకు లభిస్తుందన్నారు. రైతులు మొదటి దఫాలో అడుగు మందుతో పాటు సాధారణ యూరియా వాడి, తర్వాత రెండు దశలలో నానో యూరియా పైపాటుగా పిచికారి చేసుకున్నట్లయితే మంచి ఫలితాలుంటాయన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్రేంవర్క్ ఫర్ ఫెర్టిలైజర్ ఆప్ ద్వారానే ఇక నుండి రైతులు అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవచ్చన్నారు. అయితే ఈ ఆప్ ను ఉపయోగించాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించి ఉండాలి అన్నారు. నమోదు చేయించని రైతులు సంబంధిత విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించాలని అన్నారు. మరి కొద్ది రోజుల్లో మన జిల్లాలో ఈ ఆప్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ సర్పంచ్ రాయిళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుర్రపు తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఫామ్ పాండ్లపై రైతులకు అవగాహన కల్పించాలి

స్వచ్ఛ భారత్ మిషన్ అబ్జర్వర్ శ్రీధర్

గొల్లపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త: వ్యవసాయ క్షేత్రాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సూచించారు. గొల్లపల్లి మండలం లోని (శ్రీరాములపల్లి, రంగధామునిపల్లి గ్రామాల్లో ఫామ్ పాండ్ల (పంట కుంటల) నిర్మాణానికి అనువైన ప్రాంతాలను స్వచ్ఛ భారత్ మిషన్ అబ్జర్వర్ శ్రీధర్, సీఈవో గౌతమ్‌రెడ్డి, డీపీఓ మదన్ మోహన్, డీఆర్‌డీఏ పీడీ రఘువరన్ పరిశీలించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, భవిష్యత్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడే పరిస్థితుల నేపథ్యం లో జలసిరి కార్యక్రమం ద్వారా రైతులకు ఫామ్ పాండ్ల నిర్మాణంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని పంట కుంటల్లో నిల్వ



చేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలకు సాగునీటి అవసరాలను కొంతవరకు తీర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పంట కుంటలు భూమి కోతను అరికట్టడంతో పాటు భూసార పరిరక్షణకు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారం సద్వినియోగం చేసుకుని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌రావు,సర్పంచులు సల్లూరి శోభన్ గౌడ్ , జెల్ల అఖిల అనిల్,ఏ పి వో మర్రి వేణు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు.

ధర్మపురి.ప్రభాతవార్త. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాల్లో సోమ వారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు శివుడికి అభిషేకం నిర్వ హించారు. అలాగే స్థానిక నాగమయ్య దేవాలయంలో వేద పండితులైన కొరిడె రఘునాథ్ శర్మ, కొరిడె గణేష్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ దోషాల నివారణ కోసం పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పుట్టలో పాలు పోసి శివాలయాలను దర్శించుకున్నారు.



ధర్మపురి వార్త

మండల స్థాయి ప్రజావాణికి 16 అర్జీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం 16 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు అధికారులకు తమ వినతులను సమర్పించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 13 అర్జీలు, పశుసంవర్ధక శాఖకు 2 అర్జీలు, విద్యుత్ శాఖకు 1 అర్జీ అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి ఆన్లైన్ చేసి వారికి రసీదులు అందజేసినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నిజాముద్దీన్, ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వైద్యాధికారి డాక్టర్ నరేష్, విద్యాధికారి సులోచన, పశువైద్యాధికారి హేమలత, ఏపిఎం రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం మండల ఎం ఈ ఓ గా మోహన్ రెడ్డి

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల విద్యాధికారిగా అన్నాడి మోహన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాల రీత్యా బాధ్యతల నుండి తప్పుకున్నారు.దీనితో బుగ్గారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మోహన్ రెడ్డి మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో విద్యా రంగంలో బుగ్గారం మండలాన్ని అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులు ఆయనకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, శ్రీలత ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయ్ కుమార్, సతీష్ రావు, కొమరయ్య, రాజేష్, అశోక్, ప్రకాష్, ఎం ఆర్ సి సిబ్బంది పురుషోత్తం, రాజేష్, హరిత, సమత ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో.



ధర్మపురి.ప్రభాతవార్త. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో రాస్తారోకో నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బైఠాయింపు చేసి, తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైకోర్టులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం పట్ల ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి,ఆర్థిక సహాయం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు అయ్యోరి రాజేష్ పట్టణ శాఖ అధ్యక్షులు బండారి రంజిత్ మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ. నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో అలియాస్ బాధితుల ఆమరణ దీక్ష

ఐదో రోజుకు చేరిన ఆందోళన

ఆరోగ్యం క్షీణిస్తున్నా దీక్ష విరమించేది లేదంటున్న బాధితులు

దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యపై యాజమాన్యంపై ఒత్తిడి

రామగుండం 1, 2, 3 ఏరియాల కార్మికుల సంఘీభావం

స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

గోదావరిఖని,ప్రభాతవార్త: సింగరేణిలో మారుపేర్లు (అలియాస్), విజిలెన్స్ కేసుల కారణంగా డిపెండెంట్ ఉద్యోగాలకు దూరమైన కుటుం బాల ఆవేదన ఆందోళనగా మారింది. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఆగస్టు 12 నుంచి కొనసాగుతున్న దీక్షా శిబిరంలో పలువురి ఆరోగ్యం క్షీణించడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. అయినప్పటికీ సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్షను విరమించేది లేదని బాధితులు స్పష్టం చేస్తున్నారు.సింగరేణి కార్మికుల కుటుంబాలకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించే ప్రక్రియలో మారుపేర్లు, విజిలెన్స్ కేసులు అడ్డంకులుగా మారాయని బాధితులు పేర్కొంటున్నారు. పేర్లలో తేడాలు, పాత రికార్డులు, విజిలెన్స్ విచారణలు వంటి కారణాలతో అర్హత ఉన్న కుటుంబాలు కూడా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని ఆరోపిస్తున్నారు.

ఆరోగ్యం క్షీణిస్తున్నా పోరాటం

మారుపేర్ల సంఘం అధ్యక్షుడు లక్క శ్రావణ్ గౌడ్‌తో పాటు పలువురు బాధితులు నిరాహార దీక్షలో కొనసాగుతున్నారు. ఐదు రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో దీక్షలో పాల్గొంటున్న కొందరి ఆరోగ్య పరిస్థితి క్షీణించినట్లు సహచరులు తెలిపారు. వైద్యపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నా తమ కుటుంబాల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తామని బాధితులు చెబుతున్నారు. యాజమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్షను విరమించబోమని తేల్చిచెబుతున్నారు.

కార్మిక సంఘాల మద్దతు

బాధితుల ఆందోళనకు కార్మిక సంఘాల నుంచి మద్దతు పెరుగుతోంది. ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి బాధితులకు సంఘీభావం తెలిపారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సింగరేణి యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగకపోతే సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు



కూడా దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. బాధిత కుటుంబాల సమస్యను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తీవ్రంగా పరిగణించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

రామగుండం కార్మికుల సంఘీభావం

కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనకు రామగుండం ప్రాంతం నుంచి కూడా మద్దతు లభిస్తోంది. రామగుండం ఏరియా1, ఏరియా2, ఏరియా3కు చెందిన కార్మికులు బాధితుల డిమాండ్లకు సంఘీభావం ప్రకటించారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను ఇకనైనా యాజమాన్యం తేల్చాలని వారు కోరుతున్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.దీక్షలో పాల్గొంటున్న వారి ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలు జరపాలని రామగుండం కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే రామగుండం నుంచి కూడా పెద్ద ఎత్తున మద్దతు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బాధితుల పోరాటానికి చివరి వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ఇకనైనా పరిష్కారం చూపేనా?

మారుపేర్లు, విజిలెన్స్ కేసుల పేరుతో డిపెండెంట్ ఉద్యోగాలకు దూరమైన కుటుంబాల కేసులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి చట్టపరమైన, సంస్థాగత నిబంధనల పరిధిలో పరిష్కారం చూపేందుకు ప్రత్యేక విధానం రూపొందించాలని కోరుతున్నారు.దీక్ష ఐదో రోజుకు చేరినా స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడంతో బాధితుల్లో ఆగ్రహం పెరుగుతోంది. ఇప్పటికే ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత విషమించకముందే యాజమాన్యం చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాలు, బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. సమస్యను వ్యక్తిగత కేసులుగా కాకుండా సింగరేణి కార్మిక కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలన్న డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది.

కరీంనగర్ డెయిరీ భూముల బతలాయింపు సరికాదు

ప్రభుత్వంపై పాల ఉత్పత్తిదారుల ఆగ్రహం

జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కు సమాచారం ఇవ్వకుండానే, కరీంనగర్ డెయిరీ భూములను తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ కు బదలాయించడం సరికాదని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ సిహెచ్.రాజేశ్వరరావు అన్నారు. అందుకు నిరసనగా సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి, తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్, బోర్డు సభ్యులు, రైతులు మాట్లాడుతూ ధరణి రికార్డులలో కరీంనగర్ డెయిరీ భూములు కేఎంపీసీల్ కి చెందినవిగా నమోదయ్యాయని, కానీ తదనంతరం **భూ భారతి** రికార్డులలో ఆ భూములు తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు చెందినవిగా పేర్కొనబడ్డాయని పేర్కొన్నారు. కరీంనగర్ డెయిరీ భూములను డెయిరీ అభివృద్ధికి, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాల కోసం మాత్రమే వినియో గించాలని అన్నారు. కరీంనగర్ డెయిరీ భూములను టీజీఎస్డీడీసీఎఫ్ఎల్ కి బదలాయించడం వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాల ఉత్పత్తిదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ డెయిరీ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, పాల ఉత్పత్తిదా రులకు న్యాయం చేయాలని కోరారు. పాల ఉత్పత్తిదారులకు లీటరుకు నాలుగు రూపాయలు ప్రోత్సాహకం అందిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కూడా రైతులు డిమాండ్ చేశారు. 50 శాతం సబ్సిడీతో కనీసం రెండు పాడి పశువులను పంపిణీ చేయడం ద్వారా డెయిరీ రంగాన్ని ప్రోత్సహించాలని, పాల ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు వినతిపత్రాన్ని సమర్పించారు.

కార్పొరేట్ తరహా విద్యా, వైద్యం ప్రభుత్వ లక్ష్యం

మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ

జిజిహెచ్‌లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : కార్పొరేట్ తరహా విద్య, వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు, నూతన భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. వైద్య రంగంలో మెడికల్ కళాశాలలు అత్యంత కీలకమని, వీటికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు నిరుపేదలు ఎక్కువగా వస్తుంటారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ పై దృష్టి పెట్టాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి అవుట్ పోస్ట్ వద్ద పోలీస్ భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, ఇంజనీరింగ్ మున్సిపల్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం 40 లక్షల రూపాయల మంజూరు చేశామని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి అవసరమైన మరింత సహకారం అందిస్తామని అన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి సంఘం చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, ఇది ప్రజలతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సదరం, వెల్నెస్ సెంటర్, మందులు ఇచ్చే చోటు చాలా ముఖ్యమైనవని, ఇక్కడ రోగులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు అందించడంతోపాటు వారి సేవలను పర్యవేక్షించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే వివిధ రకాల ఆదాయాలపై దృష్టి పెట్టాలని, తద్వారా మరింత అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆసుపత్రి కనీస అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి సంఘం ఆమోదం పొందిన పనులు నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజగోపాల్ రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ తక్యుద్దీన్ ఖాన్, ఆర్ఎంవో నవీన, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.





శ్రావణమాసం ఎఫెక్ట్...

చికెన్ ధరలకు బ్రేక్!

డిమాండ్ తగ్గడంతో ధరలు దిగువకు

వినియోగదారులకు స్వల్ప ఊరట

చికెన్ వ్యాపారులకు నష్టాల భారం

పౌల్ట్రీ రైతుల పైన సైతం ప్రభావం

కరీంనగర్ బిజినెస్, ప్రభాత వార్త: శ్రావణమాసం ప్రభావం చికెన్ మార్కెట్‌పై గట్టిగానే పడింది. సాధారణంగా మంచి డిమాండ్ ఉండే చికెన్‌కు శ్రావణమాసం ప్రారంభం కావడంతో ఒక్కసారిగా కొనుగోళ్లు తగ్గిపోయాయి. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాల కారణంగా చాలామంది ఈ నెలలో మాంసాహారానికి దూరంగా ఉండటంతో చికెన్ విక్రయాలు మందగించాయి. ఫలితంగా మార్కెట్‌లో ధరలు కూడా గణనీయంగా తగ్గుముఖం పట్టాయి...



డిమాండ్ తగ్గడంతో ధరలు దిగువకు

శ్రావణమాసంలో చాలామంది కుటుంబాలు మాంసాహారాన్ని పూర్తిగా మానేయడం లేదా వారంలో కొన్ని రోజులు మాత్రమే తీసుకోవడంతో చికెన్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతుంది. సాధారణ రోజులతో పోలిస్తే చికెన్ దుకాణాల వద్ద కొనుగోలుదారుల సంఖ్య తగ్గడంతో వ్యాపారులు ధరలను తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది...

వినియోగదారులకు మాత్రం ఊరట

చికెన్ ధరలు తగ్గడం మాంసాహార ప్రియులకు మాత్రం కొంత ఊరటనిస్తోంది. సాధారణంగా అధికంగా ఉండే ధరలతో పోలిస్తే ప్రస్తుతం తక్కువ ధరకు చికెన్ లభించడంతో కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది అనుకూల సమయంగా మారింది. పది రోజుల క్రితం వరకు 280 నుండి 300 వరకు పలికిన చికెన్ ధర, ప్రస్తుతం 180 నుండి 200 పలుకుతోంది. శ్రావణమాసంలో ధర తక్కువగా ఉండటంతో ఎక్కువ మొత్తంలోనే చికెన్ కొనుగోలు చేస్తున్నామని కొందరు వినియోగదారులు చెబుతున్నారు. ధరలు తగ్గినా సంప్రదాయాల కారణంగా చికెన్ కొనుగోలు చేయడం లేదని మరికొందరు అంటున్నారు...

వ్యాపారులపై నష్టాల భారం

చికెన్ విక్రయాలు తగ్గిపోవడంతో రిటైల్ వ్యాపారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ విక్రయాలు తగ్గడంతో ఆదాయం పడిపోతోందని వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా నిర్వహణ వ్యయాలు కొనసాగుతుండటంతో తక్కువ అమ్మకాల సమయంలో లాభాలు గణనీయంగా తగ్గుతున్నాయని పేర్కొంటున్నారు. కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చులు మాత్రం యథాతథంగా కొనసాగుతున్నాయి. కోళ్ల దాణా, రవాణా, విద్యుత్, కార్మికులు, నిర్వహణ తదితర ఖర్చులు తగ్గకపోవడంతో, చికెన్ ధరలు పడిపోవడంతో పౌల్ట్రీ వ్యాపారులు కొంత ఆందోళన చెందుతున్నారు...

పౌల్ట్రీ రైతులపైన కూడా ప్రభావం

చికెన్ ధరల తగ్గుదల ప్రభావం చివరకు పౌల్ట్రీ రైతులపైనా పడే అవకాశం ఉంది. కోళ్ల పెంపకంలో ప్రధాన వ్యయం దాణాపైనే ఉంటుంది. దాణా ధరలు, కోడిపిల్లల ధరలు, మందులు, విద్యుత్, నిర్వహణ ఖర్చులు పెరిగిన సమయంలో మార్కెట్ ధరలు తగ్గితే రైతుల మార్జిన్ తగ్గిపోతుంది. మార్కెట్‌లో చికెన్ ధరలు తగ్గడానికి కేవలం శ్రావణమాసం మాత్రమే కారణం కాదని, స్థానిక సరఫరా, డిమాండ్ పరిస్థితులు, పౌల్ట్రీ ఉత్పత్తి, దాణా ధరలు, రవాణా ఖర్చులు వంటి అంశాలు కూడా ప్రభావం చూపుతాయని పౌల్ట్రీరంగం నిపుణులు చెబుతున్నారు. శ్రావణమాసం ముగిసిన తర్వాత చికెన్ డిమాండ్ పుంజుకుంటుందా? ధరలు మళ్లీ పెరుగుతాయా? అన్నది ఇప్పుడు చికెన్ మార్కెట్‌లో ఆసక్తికరంగా మారింది.

ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే రెవెన్యూ రికవరీ చర్యలు

3,8 రైస్ మిల్లుల్లో రూ.238 కోట్ల సీఎంఆర్ బకాయిలు గుర్తింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని నిబంధనల ప్రకారం సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి 38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ.238 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, ఇతర ప్రాంతాలకు తరలింపు, రికార్డుల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ రికార్డులను సమగ్రంగా పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విషయంలో 7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కేసు కింద కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరో 31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి అని, కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లింగ్ చేసి నిర్దేశిత సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ, టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన పూర్తి బాధ్యత మిల్లర్లపై ఉంటుందని స్పష్టం చేశారు. అప్పగించిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మీ ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీలో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించామని వివరించారు. 202324 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, 25 శాతం పెనాల్టీతో కలిపి రూ.24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తం ఉన్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు తనిఖీలు, పంచనామాలు నిరంతరం కొనసాగించాలని, బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

సుల్తానాబాద్ సభను విజయవంతం చేయాలి

ఓదెల, ప్రభాతవార్త:

సుల్తానాబాద్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న కార్యక్రమానికి ఓదెల మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఓదెల మండల కేంద్రంలో ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న సుల్తానాబాద్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులు రానున్నారని తెలిపారు. మన ప్రియతమ నాయకుడు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పిలుపు మేరకు గ్రామ గ్రామాన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం కొత్తగా ఏడు రకాల పింఛన్లు అందించేందుకు సిద్ధంగా ఉందని ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వారికి పింఛన్లు అందని పక్షంలో సర్పంచులు, వార్డు సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని పింఛన్ల కోసం దరఖాస్తులు నమోదు చేయించాలని సూచించారు. ఇంతకుముందు గతంలో మడక ఉపసర్పంచ్ నిరంజన్ రెడ్డి సుల్తానాబాద్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం పట్ల సమావేశంలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, సర్పంచులు అంబాల సారమ్మ, రాగిడి మంగా, పల్లె కనకయ్య, కనికిరెడ్డి సతీష్, గంగిశెట్టి ప్రభాకర్, తంగెళ్ల నరసింహారెడ్డి, రంగు మల్లేశం గౌడ్, సిట్ల రాము, గుగులోత్ నిమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరి రవి, చొప్పరి రాజయ్య, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పుప్పాల శంకర్, ఊర గోండ వినయ్, కంకణాల భాస్కర్ రెడ్డి, ముంజల రాజేశం జంగా కొమురయ్య, గుగులోత్ లింగేశ్, గుగులోత్ పర్వ, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోనే ఓబిసిల సాధికారత సాధ్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోనే ఓబిసిల సాధికారత సాధ్యమని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యా రాణి అన్నారు. హైదరాబాద్‌లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ అధ్యక్షతన బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు కె లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఓబిసి వర్గాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై నిశితంగా చర్చించారు. ఓబిసి సమాజ అభ్యున్నతి, సంక్షేమం, హక్కుల



పరిరక్షణకు సంబంధించిన పలు కీలక తీర్మానాలను సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యా రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా ఓబిసి సమాజాన్ని మోసం చేస్తూనే వచ్చిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిల హక్కులను పక్కనబెట్టి ముస్లిం రిజర్వేషన్లకు ప్రాధాన్యం ఇవ్వడం నుంచి తెలంగాణలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం వరకు కాంగ్రెస్ వైఖరి అదే విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం తన పదవీకాలంలో ఒక్క ఓబిసి అధికారిని కూడా సెక్రటరీ స్థాయిలో నియమించలేదని, నేడు కాంగ్రెస్ పాలనలో ఉన్న 4 రాష్ట్రాల్లో ఒక్క ఓబిసి ముఖ్యమంత్రి కూడా లేరని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓబిసి సమాజ సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పరివర్తనాత్మక కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. పిఎం విశ్వకర్మ యోజన నుంచి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించడం వరకు మోదీ ప్రభుత్వం ఓబిసిల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఓబిసి వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కల్పించడమే బిజెపి లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గాజుల ముఖేష్, ప్రభాకర్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, వైస్ ప్రెసిడెంట్లు సత్యనారాయణ, నారాయణ, రఘురామయ్య, సంజయ్, సుజాత, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రజావాణి దరఖాస్తులు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 16 ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయని ఎంపీ ఓ శేషయ్య సూరి తెలిపారు. గ్రంథాలయంలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పెద్దాపూర్ మోడల్ స్కూలుకు రోడ్డు నిర్మాణం గురించి, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ సమస్యలపై, ఇందిరమ్మ ఇండ్ల గురించి, పలు దరఖాస్తులు సమర్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు, మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, ఇరిగేషన్ ఏఈ ఈ అమరజీవి, ఏఈ సూర్య ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివప్రసాద్, డాక్టర్ సంపత్ రెడ్డి, విద్యుత్ ఏఈ హరీష్, ఎంఈఓ ఎస్. లక్ష్మణ్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మారు పేర్ల సమస్యకు పరిష్కారం చూపాలి

సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ బృందం



గోదావరిఖని, ప్రభాతవార్త: ..

...సింగరేణి కార్మికులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని ఆ సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐఏఎస్‌ను ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న పలువురు కార్మికుల అధికారిక రికార్డుల్లో ఒక పేరు, ఇతర ధ్రువపత్రాలు లేదా కుటుంబ రికార్డుల్లో మరో పేరు ఉండటంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. మారు పేరు కారణంగా ఉద్యోగ సంబంధిత హక్కులతో పాటు వారసత్వ, కారుణ్య నియామకాలు, సర్వీసు ప్రయోజనాలు, సంక్షేమ పథకాల అమలులో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. సేవా రికార్డులను పరిశీలించాలి కార్మికుడి నిరంతర సేవా వివరాలు, సంస్థలో ఉన్న రికార్డులు, ఉద్యోగి సమర్పించిన ధ్రువపత్రాలు, ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించి మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని ప్రతినిధులు కోరారు. కేవలం పేర్లలో తేడా ఉందనే కారణంతో ఏళ్ల తరబడి సంస్థకు సేవలందించిన కార్మికులు, వారి కుటుంబాలు తమకు దక్కాల్సిన ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి తగిన మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. కమిటీతో చర్చిస్తాం ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సానుకూలంగా స్పందించినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు. సంబంధిత డైరెక్టర్ ప్రస్తుతం అందుబాటులో లేనందున, ఆయన తిరిగి విధులకు హాజరైన అనంతరం సంబంధిత అధికారులతో కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎండీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో మారు పేర్ల సమస్యకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని సీఎండీ తెలిపినట్లు వెల్లడించారు. సమస్యపై సమగ్ర పరిశీలనకు సింగరేణి వ్యాప్తంగా మారు పేర్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల వివరాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా యాజమాన్యంతో చర్చలు కొనసాగిస్తామని ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. కార్మికుల సర్వీసు హక్కులు, కుటుంబ సంక్షేమ ప్రయోజనాలు కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు యాజమాన్యంతో సంప్రదింపులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీఎండీని కలిసిన ప్రతినిధి బృందంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ వికాస్‌కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల లో ప్రజావాణి ప్రారంభం

ఓదెల, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓదెల మండలంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించారు నోడల్ అధికారిగా ఎంపీడీవో అనిల్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన ఆరు అర్జీలను అధికారులు స్వీకరించారు. హౌసింగ్-2, విద్య-1, నీటిపారుదల-1, రెవెన్యూ-1, పంచాయతీరాజ్-1 దరఖాస్తులు వచ్చాయి. కొన్ని అర్జీలకు సంబంధించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన అర్జీలను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజ నాయక్, ఎస్సై సనత్ రెడ్డి, ఏవో భాస్కర్ ఎంఈఓ వై రమేష్, ఏఈ మోహన్ నాయక్, పీహెచ్ డాక్టర్ సహబుజ్జే ఖాన్, వెటర్నరీ డాక్టర్ టి మల్లేశం, బిసి హాస్టల్ వార్డెన్ ప్రవీణ్ ఎస్సారెస్పీ ఏఈ తిరుపతి, ఐకెపి సిసి శ్రీనివాస్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

కళ్యాణలక్ష్మి -షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలి
బోయినిపల్లి మండల అధ్యక్షులు కత్తెరపాక కొండ

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బోయినిపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడపిల్లల వివాహాలు నిర్వహించలేని కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని, అందులో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రత్యేకమైనవని తెలిపారు. పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ పథకాలను ఎలాంటి కారణాలతోనూ నిలిపివేయకుండా నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ముఖ్యంగా ఇప్పటికే దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉండి, నగదు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలు నెలల తరబడి ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని,



పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారుడికి బకాయి మొత్తాన్ని వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల తరఫున పోరాడుతుందని, పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని కొండయ్య హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.లేనిపక్షంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరిన్ని నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టి ప్రజల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కత్తెరపాక కొండయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,అనుముల భాస్కర్,కొంకటి శేఖర్,ఈడుగు స్వామి,భీమనాథుని రమేష్,సుద్దాల రవి, బత్తిని కమల్ గౌడ్, కన్నం సాగర్, జంగిడి సంజీవ్,బోయినీ రాజు,గురజాల కోటి, కట్ట లింగయ్య, తొంటి మధుకర్ , ఏడపెల్లి తిరుపతి మల్లరపు చెందు,శంకర్ రావు, రాజేందర్,జీవన్ రెడ్డి, దుస మధు, హుస్సేన్, కమలాకర్, రషీద్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి
కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్ పుష్పలత
రుద్రంగి ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి తాసిల్దార్ పుష్పలత కోరారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా మండల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి సమస్యలను ధరఖాస్థు చేసుకున్నారు. మండల ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంఆర్వో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం10 గంటలలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఉంటారని ప్రజలు మీ సమస్యలపై దరఖాస్తు ఇచ్చి మీ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి కన్వీనర్ ఎంపివో రాజేశ్వర్, ఎస్ఐ మోతీరాం నాయక్, ఏఈ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని వినతి

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలని ఎమ్మార్వో పుష్పలత కు వార్డు సభ్యులు చెప్యాల గణేష్, ఉప్పలూటీ గణేష్ లు



ప్రజావాణి లో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని, ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడపిల్లల వివాహాలు నిర్వహించలేని కుటుంబాలకు ఈ పథకాలు ఆసరగా ఉంటాయనిని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకొచ్చిన ఈ పథకాలను ఎలాంటి కారణాలతోనూ నిలిపివేయకుండా యధావిధిగా కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

చందుర్తి మండలంలో నాగుల పంచమి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో సోమవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని అలయల్లోని పుట్టల వద్ద మహిళాలు ప్రత్యేక పూజలను నిర్వహించి, పుట్టలో పాలు పోసి మొక్కులు చేల్లికున్నారు. మూడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి అలయంలో, చందుర్తి, మర్రిగడ్డలోని ఎల్లమ్మ ఆలయంలో, బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఎన్గల్ శివాలయంలో పుట్టలో పాలు పోసి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

అతికం రాజశేఖర్ గౌడ్
బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి
బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ బహుజన పోరాట యోధుడు గౌడ కెరటం సర్వాయి పాపన్న జయంతి ని జయప్రదం చేయాలని కోరారు. ప్రజల హక్కుల కోసం నాడు ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత నాయకుడు పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని వారిని నేటి తరం మర్చి పోవద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన వెంట గౌడ సంఘం నాయకులు , బత్తిని అనిల్ గౌడ్,తాళ్ళపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మరుగుదొడ్లు ను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

ప్రజావాణిలో వినతి
ప్రభాతవార్త ,కోనరావుపేట:



కోనరావుపేట మండలం బావు సాయిపేట ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఉప సర్పంచ్ తిక్కల నవీన్ సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణిలో అధికారులను కోరారుఈ విషయమై ఇంతకు ముందు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరోసారి ప్రజావాణిలో దరఖాస్తు అందజేశానని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో రోజూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో మరుగుదొడ్లను మరమ్మత్తు చేయించి, విద్యార్థినీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

చందుర్తి మండలంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

చందుర్తి: ప్రభాతవార్త



ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు చందుర్తి మండలంలో సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రచురించారు. చందుర్తి తాహా సిల్దార్ భూపతి నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు. జిపిఓలు ఆయా గ్రామా ల్లో పోలింగ్ బూత్ కేంద్రాలలో ముసా యిదా ఓటర్ల జాబితాను బిఎల్ఓ లకు అందజేశారు. ఇటీవల నిర్వహించిన సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా పొందుపరిచిన ఓటర్ జాబితాను పోలింగ్ కేంద్రాల్లో ప్రచురించారు. ఈ ఓటర్ జాబితాలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తాహాసిల్దార్ భూపతి తెలిపారు.

మల్యాల లో రేషన్ బియ్యం పట్టివేత

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని చందుర్తి పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. బియ్యం అక్రమ నిల్వల ఉన్నాయన్న సమాచారం అందడంతో చందుర్తి ఎస్ఐ రమేష్ పోలీసు బృందంతో దాడి చేసి 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. కోరుట్లకు చెందిన బోజ సంపత్ గ్రామంలో కొనుగోలు చేసి ప్రశాంత్ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేయగా పట్టుకున్నారు. అక్రమ రేషన్ బియ్యం పై పూర్తిస్థాయిల విచారణ చేపట్టి బాధ్యులపై కేసు నమోదు చేస్తామని ఎస్సై రమేష్ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ సతీష్. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బోయిన్ పల్లి లో ప్రజా వాణి కి II దరఖాస్తులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని మండల పరిషత్ కార్యాలయం లో ప్రజా వాణి దరఖాస్తులు మండల అధికారులు స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి 11 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు

ప్రేమ వివాహం విషయంలో వ్యక్తిపై కత్తితో దాడి - ఇద్దరు అరెస్ట్ చందుర్తి

సీఐ రవీందర్

ప్రభాతవార్త కోనరావుపేట

ప్రేమ వివాహం విషయంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించినట్టు చందుర్తి సీఐ రవీందర్ తెలిపారు సిఐ తెలిపిన వివరాల ప్రకారం కొనరావుపేట గ్రామానికి చెందిన దండగుల సురేష్, ఎల్లారెడ్డిపేట మండలం కంచర్ల గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణ ఇద్దరి స్నేహితులు నిందితుడు సురేష్ యొక్క చెల్లెలు మరియా మల్కాపేట గ్రామానికి చెందిన శివరాత్రి అజయ్ ను ప్రేమ వివాహం చేసుకుంది. నిందితుని తాత మరణించడంతో అజయ్ మరియు మరియా కోనరావుపేటకు వచ్చారు.ఈ క్రమంలో నిందితుని తల్లి యాదవ్వకు మరియు మరియాకు మధ్య గొడవ జరిగింది. ఈ విషయాన్ని తల్లి సురేష్ కు చెప్పగా, మరియా నిమ్మపల్లికి వెళ్లినట్లు తెలుసుకున్నాడు.తన బావ అజయ్ ను చంపాలనే ఉద్దేశంతో సురేష్ తన స్నేహితుడు రామకృష్ణను బైక్ పై నిమ్మపల్లికి తీసుకెళ్లి, అజయ్ పై వెంట తెచ్చుకున్న కత్తితో ఛాతీలో, కడుపులో మరియు వీపుపై పొడిచాడు.దీంతో అజయ్ కు రక్త గాయాలయ్యాయి. వెంటనే ఆయన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారుఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి,



సోమవారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనము మరియు కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి సిబ్బందిని సీఐ అభినందించారు.

స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో తప్పనిసరిగా పెట్టాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

బీజేపీ జిల్లా నాయకులు గుడి రవీందర్ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేయనున్న స్మార్ట్ రేషన్ కార్డులో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే కాకుండా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను కూడా తప్పనిసరిగా ముద్రించాలని కోరుతూ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా గుడి రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వమే కీలక పాత్ర పోషిస్తూ, ఆహార ధాన్యాల సరఫరా మరియు సబ్సిడీ ద్వారా రాష్ట్రాలకు, ప్రజలకు భారీగా సహకరిస్తోంది. తెలంగాణ ప్రజలకు అందుతున్న రేషన్‌లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది...అందువల్ల స్మార్ట్ రేషన్ కార్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోతో పాటు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ప్రతిబింబించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను కూడా సముచితంగా ముద్రించాలని తెలిపారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఆహార భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమ పథకాలను వ్యక్తిగత ప్రచార వేదికలుగా మార్చకూడదు...స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను చేర్చడం పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు.

కల్యాణ లక్ష్మి పథకం రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర

చందుర్తి,: ప్రభాతవార్త



కల్యాణ లక్ష్మి పథకం రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు సోమవారం తహసీల్దార్ భూపతి కి వినతి పత్రం అందజేశారు. చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బృహత్తరమైన కళ్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.కళ్యాణ లక్ష్మి పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూనే ఆడబిడ్డలకు అదనంగా తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మరాటి మల్లిక్, మాజీ ఏఎంసీ చైర్మన్ డప్పుల అశోక్, సర్పంచులు మాందాల అబ్రహం,శంకర్, కొక్కుల నరేష్, నాయకులు పోతరాజు నగేష్, సమీర్, పోతరాజు నగేష్, దుమ్మ ఆనంద్, బత్తుల కమలాకర్, సంటి బాపురావు, మాదాసు ప్రసాద్, పోతరాజు తిరుపతి, మరాటి భూపతి, గుంటి గంగాధర్, రవీందర్ రెడ్డి, వెంకటేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి..

ఎంపీడీవో స్మిగ్ధా రెడ్డి

ప్రభాతవార్త కోనరావుపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో స్మిగ్ధరెడ్డి అన్నారు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం15 దరఖాస్తులు వచ్చాయి ఇందులో 10 హౌసింగ్ 3 రెవెన్యూ 1 విద్యుత్1 విద్య. సమస్యలపై అర్జీదారులు దరఖాస్తు చేసుకున్నారని ప్రతి దరఖాస్తులు పరిశీలించి వివిధ శాఖలకు త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్టు ఆమె తెలిపారు ఈ సమావేశానికి తాసిల్దార్ వరలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

చందుర్తి మండలంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

చందుర్తి: ప్రభాతవార్త

ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు చందుర్తి మండలంలో సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రచురించారు. చందుర్తి తాహా సిల్దార్ భూపతి నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు. జిపిఓలు ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్ కేంద్రాలలో ముసా యిదా ఓటర్ల జాబితాను బిఎల్ఓ లకు అందజేశారు. ఇటీవల నిర్వహించిన సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా పొందుపరిచిన ఓటర్ జాబితాను పోలింగ్ కేంద్రాల్లో ప్రచురించారు. ఈ ఓటర్ జాబితాలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తాహసిల్దార్ భూపతి తెలిపారు,

బీసీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసి ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థాయిలో ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం సముచితమైన న్యాయం చేయాలని తెలిపారు. బీసీ ప్రత్యేక ఆత్మ గౌరవ భవనాలను నిర్మించి బిసి యువతకు చేయూతను అందించే విధంగా బీసీ ప్రత్యేక రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సంస్థ నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రజావాణి

45 దరఖాస్తుల స్వీకరణ.

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపిడిఓ రవి సుధాకర్,తహసిల్దార్ ముద్దసాని రమేష్ సారథ్యంలో ప్రజావాణి సోమవారం ప్రారంభమైంది.దీనికి 24 శాఖల అధికారుల సమక్షంలో 45 మంది వివిధ కారణాలతో దరఖాస్తులు చేసుకొన్నట్లు ఎంపిడిఓ తెలిపారు.ఈ కార్యక్రమములో వ్యవసాయాధికారి గణేష్ ,విద్యాధికారి ఎస్ శోభా రాణి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో తప్పనిసరిగా పెట్టాలి

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేయనున్న స్మార్ట్ రేషన్ కార్డులో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే కాకుండా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను కూడా తప్పనిసరిగా ముద్రించాలని కోరుతూ బీజేపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వమే కీలక పాత్ర పోషిస్తూ, ఆహార ధాన్యాల సరఫరా మరియు సబ్సిడీ ద్వారా రాష్ట్రాలకు, ప్రజలకు భారీగా సహకరిస్తోంది. తెలంగాణ ప్రజలకు అందుతున్న రేషన్‌లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది...అందువల్ల స్మార్ట్ రేషన్ కార్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోతో పాటు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ప్రతిబింబించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను కూడా సముచితంగా ముద్రించాలని తెలిపారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఆహార భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమ పథకాలను వ్యక్తిగత ప్రచార వేదికలుగా మార్చకూడదు...స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను చేర్చడం పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు.

పొన్నం శివమణి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



మండలం తడగొండ గ్రామానికి చెందిన పొన్నం వీరేశం కుమారుడు పొన్నం శివమణి అనారోగ్య కారణాలతో గత 20 రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శివమణి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హైదరాబాద్‌లో ఉన్న కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. అలాగే ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.సోమవారం తడగొండ గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పొన్నం శివమణి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్, బీఆర్ఎస్ నాయకులు కమల్ గౌడ్, బుర్ర రాజు, మూదం కమలాకర్, వేముల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి

సర్పంచ్ నరేష్ నాయక్

రోడ్డు ప్రమాదాల హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకున్నప్పుడే సురక్షితంగా గమ్యానికి చేరుకుంటామని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ సూచించారు.



కోనరావుపేట మండలం రెడ్డి తండా, అజ్మీర తండా, మర్రిమండ్ల వై జంక్షన్ దగ్గర ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి సిరిసిల్ల, వేములవాడ, తదితర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాలని,ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా గ్రామపంచాయతీ తరపున చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన మరిన్ని భద్రతా చర్యలను సంబంధిత అధికారుల సహకారంతో చేపడతామని నరేష్ నాయక్ తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం లభించాలి

మల్యాల, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రవేశ పెట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర పరిష్కారం లభించే విధమైన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు, ప్రజలు ఇప్పటికే పలు సమస్యలపై జిల్లా కేంద్రాలలో జరిగే ప్రజావాణికి వెళ్లి వినతులు ఇచ్చినా కూడా అవి పరిష్కారం నోచుకోవడం లేదని, వాటిని తిరిగి మండలాలకే చేరవేయడం ద్వారా సమస్యలు ఎక్కడికక్కడే పాతుకపోయాయని అన్నారు, దీంతో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ప్రజావాణి కి వెళ్ళినా కూడా సమస్యలకు పరిష్కారం లభించలేదని ఆయన తెలిపారు, తాజాగా సోమవారం నుండి ప్రభుత్వం



ప్రజలకు సత్వర సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించి ఆర్జీలకు వెంటనే పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటేనే ప్రజలకు సత్వర న్యాయం జరిగి ప్రజావాణి కార్యక్రమానికి విశ్వాసం కలుగుతుందన్నారు, గతంలో కూడా తహసిల్దార్ కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించినప్పటికీ, అధికారులే రాకపోవడం, ఫలితంగా సమస్యలు నెరవేరక ప్రజలు విసుకు చెందారన్నారు, దాంతో ప్రజావాణి తూతూ మంత్రంగా సాగిందని, అనంతరం మండలాలలో రద్దుచేసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి చేపట్టారని ఇప్పుడు అలా కాకుండా ప్రజావాణి పకడ్బందీగా చేపట్టి ప్రజల సమర్పించే వినతులను పరిష్కరించే విధమైన చర్యలు తీసుకోవాలని, ప్రజావాణి పై గ్రామాల్లో విస్తృత ప్రచారం జరపాలని ఆయన అధికారులను కోరారు,

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొనసాగించాలని బిఆర్ఎస్ నిరసన

ప్రజావాణిలో ప్రభుత్వానికి వినతి

మల్యాల, ప్రభాతవార్త:

నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించి, పెండింగులో ఉన్న లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మల్యాల బి ఆర్ఎస్ నాయకులు స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులుమధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ కోఆప్షన్ మెంబర్ అజార్, ముత్యంపేట మాజీ ఉప



సర్పంచ్ కొండ బత్తిని త్రినాథ్, నాయకులు తాటిపాముల రాజేందర్, దొంతర వేణి శేఖర్, మిట్టపల్లి దశరథం, బాలే సంజీవ్, అడువాల కృష్ణ, కొంక నరసయ్య, అనిల్ రెడ్డి, నవీన్, అమీర్, మల్లేశం, అరుణ్ తిరుపతి, గౌడ్, సత్యం ,సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, అమీర్, మల్లేశం పాల్గొన్నారు,

కొండగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు లారీ ఢీ కొని24 మంది ప్రయాణికులకు గాయాలు
- క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలింపు
- ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పరిస్థితి విషమం
- ఘటనతో కరీంనగర్ జగిత్యాల మార్గంలో నిలిచిపోయిన ట్రాఫిక్

మల్యాల, ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు సమీపంలో సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, ఆర్టీసీ బస్సు లారీ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 24 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు, కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ వెళ్తుండగా, కొండగట్టు సమీపంలో అధిక లోడుతో వస్తున్న లారీ ముందు వెళ్తున్న మరో లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు, దీంతో



ఎదురెదురుగా బస్సు లారీ ప్రమాదా నికి గురి కావడంతో బస్సు డ్రైవర్ తోపాటు కండక్టర్ తీవ్ర గాయాలతో క్యాబిన్లోనే ఇరుక్కు పోయారు, లారీ డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు బస్సులో ఇరుక్కున్న డ్రైవర్ ను అతి కష్టం మీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు, కాగా ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా, అందులో ప్రయాణిస్తున్న సుమారు 50 మందిలో 24 మంది గాయాల పాలయ్యారు, ప్రమాదంలో బస్సు కిటికీల అద్దాలు పగిలి సీట్లు విరిగి అందులో ప్రయాణికులకు గాయాలయ్యాయి, సంఘటన సమాచారం తెలుసుకున్న మల్యాల సిఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సందీప్, కోడిమ్యాల ఎస్సై నరేష్ కుమార్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరి108 అంబులెన్స్ ల ద్వారా క్షతగాత్రులను జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు,ప్రమాదంలో అనేకమంది ప్రయాణికుల కాళ్లకు,



చేతులకు, తలకు గాయాలయ్యాయి, కాగా ఈ ఘటనలో డ్రైవర్ గుండారపు మురళి(38)కి రెండు కాళ్లు, చేతులు విరిగాయి, లారీ డ్రైవర్ జె డి బాబు (53) కు తలకు తీవ్రంగా గాయాల, వీరికి జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స



అందిస్తుండగా, డ్రైవర్ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తరలించారు,



మరొకరి పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలిసింది, ఇదిలా ఉండగా, ప్రధాన మార్గంలో లారీ బస్సు ప్రమాదానికి గురి కావడంతో కరీంనగర్ జగిత్యాల మార్గంలో 5 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ స్తంభించింది,దీంతో ఈ మార్గంలో వెళ్లే వాహనాలు, ప్రయాణికులు ఎక్కడికక్కడే నిలిచిపోయారు, బస్సు లారీలను జెసిబి ల సహాయంతో రోడ్డు నుండి తొలగించేందుకు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు,

బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మల్యాల, ప్రభాతవార్త:



కొండగట్టు వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు లారీ ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు, సోమవారం రాత్రి ప్రమాద ఘటనపై జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో మంత్రి ఫోన్లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం



అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా,బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా, బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను ఆర్టీసీ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని మంత్రి ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని ఆదేశించారు. ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు తక్షణ సహాయం అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

రౌడీషీటర్లు,హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా

జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త:



నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, విజిబుల్ పోలిసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై నిరంతరం నిఘా పెట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు, సోమవారం మల్యాల లోని సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని ఇన్సర్మేషన్ బుక్కు, క్రైమ్ రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించి కేసులు నమోదు తీరును, గ్రేవ్ కేసులు, భార్యభర్తల కేసులు, పెండింగ్, ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు, ఫోక్సో కేసుల్లో నిందితులకు, ఎలాంటి లోపాలకు తావు లేకుండా పూర్తి స్థాయిలో ఆధారాలతో సాక్షుల విచారణ జరిపి చట్టపరమైన శిక్షలు పడే విధంగా నాణ్యమైన దర్యాప్తు చేయాలని సూచించారు, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సిఐ తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షించాలని, రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతినెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి రికార్డులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు, దొంగతనాలు,నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా వివిధ సామాజిక అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు, కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రవికుమార్, మల్యాల సిఐ రాజ్ కుమార్, మల్యాల , కొడిమ్యాల ఎస్ఐలు సందీప్, నరేష్ కుమార్ పాల్గొన్నారు,